# కర్నూలు | నంద్యాల
# వార్త
17 సెప్టెంబర్, 2024 మంగళవారం పేజీలు 4


## శ్రీశైల మల్లన్నకు.. సోమవారం సేవలు



**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్16, ప్రభాతవార్త**

శ్రీశైలక్షేత్రంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లకు సోమవారసేవలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాత్రి ఉభయదేవాలయ ప్రాంగణంలోని పురాతన మండపంలో సా ్వమిఅమ్మవార్ల ఉత్స వమూర్తులకు సహస్రదీపార్చన జరిపారు. ముందుగా ఉత్స వరులకు ప్రత్యేక అర్చనలు, హారతి పూజలు జరిపి తదుపరి వెయ్యి దీపాలు వెలిగించి దీపార్చన నిర్వహించారు. అనంతరం ఉభయదేవాలయ ప్రాంగణంలో స్వామిఅమ్మవార్లకు వెండిరథోత్స వ సేవ జరిపారు. మల్లన్నకు అత్యంత ప్రీతికరమైన రోజుగా భావించే సోమవారం స్వామిఅమ్మవార్లకు శాస్త్రబద్ధంగా దీపార్చన, వెండిరథసేవలు నిర్వహించడం ఆనవాయితి. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఓ డి.పెద్దిరాజు, అర్చకస్వాములు, వేద, ఆగమ పండింతులు పాల్గోనా ్నరు.

## నిరుపయోగంగా.. చెత్త సేకరణ కేంద్రాలు..!

**కొత్తపల్లి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:**

చెత్త నుంచి సంపద తయారుచేసే విధంగా పలు పంచాయితీల్లో కేంద్రాలను ఏర్పాటు చేసినప్పటికి నిరుపయోగంగా మారాయి. రూ.కోట్ల రూపాయలు ఖర్చుచేసి వీటిని నిర్మించిఆ అక్కరకు రాకుండా పోతున్నాయి. చెత్త సంపద కేంద్రాలు అనేక చోట్ల నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. మండలంలో కొన్నిచోట్ల నిర్మాణం జరగలేదు. మండలంలోని దుద్యాల, కొక్కెరంచ గ్రామాల్లో చెత్త నుంచి సంపద తయారి కేంద్రాలు నిరుపయోగంగా మారాయి. గత ఐదేళ్ళల్లో చెత్త నుంచి సంపద తయారి కేంద్రాలను ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో న్యాడప్ట్లలో పిచ్చిమొక్కలు పెరిగాయి. ఇటీవల కురిసిన గాలి వర్షానికి షెడ్ పైకప్పు రేకులు రెండు ఎగిరిపోయాయి. సంపద తయారి కేంద్రాలపై అధికారులు పట్టించుకోకపోతే కనుమరుగయ్యే అవకాశముంది. అధికారులు స్పందించి చెత్త తయారి కేంద్రాలపై దృష్టి సారించి వినియోగంలోకి తీసుకురావాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు.



## అంతం కాదు.. ఇది అరంభం..!

**- రెండు గ్రామాల రైతుల మధ్య.. జలచిచ్చు..!**

- ఈ పాపం ఎవరిది ?
- ఎంఐ అధికారులదా.. విద్యుత్ శాఖదా..
- తూముపాలైన రైతు ప్రాణం
- మరోసారి ప్రాణనష్టం జరగాల్సిందేనా







**మిడుతూరు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :**

మిడుతూరు మండలంలోని వేలాది ఎకరాల పొలం అంటే దాదాపు 90శాతం వర్షాధారంపైనే అధారపడి ఉంది. మండలానికి ఎలాంటి ఎత్తిపోతల పథకం లేదు. మండలంలో మద్దిగుండం చెరువు నుంచి కొన్ని ప్రాంతాలకు సాగునీరు అందుతుంది. మండలంలో 1976 సంవత్సరంలో దివంగత నేత మద్దూరు సుబ్బారెడ్డి హయాంలో 266 ఎకరాల విస్తీర్ణంలో రూ.70లక్షలతో మద్దిగుండం చెరువు ప్రారంభమైంది. ఈ చెరువు కింద జలకనూరు, ఖాజీపేట, తలముడిపి, గని, మంచాలకట్ట పరివాహక ప్రాంతాల్లో 2,800 ఎకరాల అయకట్టుకు....

• వివరాలు 2లో

**కొట్టితినేనని అర్జునుడు, పడగొట్టితినేనని శివుడు.. ఇరువురు పట్టిన పట్టు విడువక ఒక ప్రాణి కోసం తొడగొట్టిన వీరులు. వేట నాది, వేటు నాది, వేటాడే చోటు నాది అని శివుడు అంటుండగా, చేవ నాది చేత నాది, చేవ ఎరుగని ఈట నాది, చేవ ఉంటే రమ్మని రెచ్చగొట్టే అర్జునుడు, ఇలా అడవిలో ఒక స్థలంలో వేటాడిన మృగం కోసం శివుడు, అర్జునుడి మధ్య అంటే భగవంతుడికి భక్తుడికి మధ్య పోరు జరిగి మృగం కోసం పోరాడిన ప్రాంతం నాది అంటూ ఒకరిపై ఒకరు అస్త్రాలు వేసుకున్నారు. ఇలా సాగునీటి కోసం అన్నదమ్ములు పచ్చనిపొలిమేరలో పంటలపై ఒకరినొకరు పలుకరించు కుంటూ కలిసి ఉండాల్సిన ఇరు గ్రామాలకు చెందిన రైతుల మధ్య జలచిచ్చు రేగి అగర్భశత్రువుల్లా కత్తులు నూరుకుంటూ ఒకరిపై ఒకరు దాడి చేసుకునే స్థాయికి పరిస్థితి దాపురించిందంటే ఈ పాపానికి కారణం ఏమిటి ? బాధ్యులు ఎవరు ? ఇష్టానుసారంగా విద్యుత్ అనుమతులు ఇచ్చిన విద్యుత్ శాఖ అధికారులదా, లేక సమస్యను మొగ్గలోనే తుంచివేసే అధికారమున్నా చూసీచూడనట్లు వదలివేసిన మైనర్ ఇరిగేషన్ అధికారులదా ? లేదా పరిష్కరించే అనుభవం, బాధ్యత, అవగాహన ఉన్న చూద్దాంలే అనే ధోరణితో ఉన్న ప్రజాప్రతినిధులదా .. సమస్య జఠిలమయ్యే వరకు పట్టించుకోకుండా ఉండడం లేదంటే ఓట్ల బ్యాలెన్స్ తప్పుతుందా అనే భయమా ? ఇది ఎందాక, గ్రామాల మధ్య తెగే వరకు వచ్చిన ఈ సమస్య అంతం కాదు, ఇది అరంభమేనా.**

## వక్ఫ్‌బోర్డుల చట్టాలు సవరణతో ఎంతో మేలు

**– మహిళలకు ప్రాతినిధ్యం ఉంటుంది**

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:**

ప్రజలు మెచ్చే సంస్కరణలు ఎన్డీయే ప్రభుత్వం అమలు చేస్తుందని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర అన్నారు. సోమవారం నగరంలోని 46వ వార్డు నరసింహారెడ్డి నగర్‌లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ వక్ఫ్‌బోర్డు బిల్లులో 40 సవరణలకు కేంద్ర మంత్రివర్గం అమోదం తెలిపిందని పార్లమెంటులో వక్ఫ్ సవరణ బిల్లు ప్రవేశపెట్టారని తెలిపారు. సవరణలతో వక్ఫ్‌బోర్డు తన ఆస్తిని జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయంలో వక్ఫ్ ఆస్తుల నమోదుచేసుకోవాల్సి ఉంటుందని ఆదాయాలను తనిఖీచేసే అవకాశం కలుగుతుందని, వక్ఫ్‌బోర్డులో మహిళలకు భాగస్వామ్యం కలుగుతుందన్నారు. వివాదాస్పద పాత ఆస్తులను కొత్తగా ధృవీకరించవచ్చు అన్నారు. వక్ఫ్‌బోర్డు క్లైమ్‌లన్నింటికి పారదర్శకంగా ఉంటుందని వక్ఫ్‌బోర్డు నిర్ణయంపై హైకోర్టులో అప్పీల్ చేసుకునే అవకాశం కలుగుతుందని నగరూరు రాఘవేంద్ర పేర్కొన్నారు.



## రెవెన్యూ.. మోసాలు..!

- నకిలీ పట్టాదారు పుస్తకాలు
- భూ రికార్డులలో తప్పుడు నమోదులు
- లంచాలతో ఆన్‌లైన్ ఎంట్రీలు
- కర్నూలు మండలంలో తాజా వివాదం
- తాశీల్దారు ఫిర్యాదుతో విఆర్ఓపై.. కేసు నమోదు


**కర్నూలు, ప్రభాతవార్త :**

**రెవెన్యూ రికార్డులలో వారసులకు ఆస్తిని మార్చాలంటే సవా లక్ష నిబంధనలు... కానీ అదే ఆస్తిని తప్పుడు పద్ధతిలో అక్రమార్కులకు మార్పు చేయాలంటే మాత్రం సింపుల్‌గా లంచంతో సరి... అందుకు ఉదాహరణలుగా ప్రతి సోమవారం ఫిర్యాదుల విభాగంలో వస్తున్న రెవెన్యూకు సంబంధించిన ఫిర్యాదులు... ఇవన్నీ కూడా లంచంతోనే జరుగుతున్నాయా లేక నిర్లక్ష్యం కారణంగా జరుగుతున్నాయా అనే ప్రశ్నకు సమాధానం దొరకని పరిస్థితి... ఏది ఏమైనా రెవెన్యూ విభాగంలో పెరుగుతున్న మోసాలతో సగటు రైతు విలవిల్లాడిపోతున్నాడు. రియల్ ఎస్టేట్ బడాబాబులు కోట్లకు పడగలెత్తుతున్నారు. మరి తప్పుడు పనులు చేసిన ఉద్యోగులు...**

రెవెన్యూ రికార్డుల తారుమారు చాలా సాధారణ విషయంగా మారిపోయింది. ఎలాంటి రికార్డులైన ఎన్ని దశాబ్దాల క్రితం రికార్డులైన చిటికెలో మార్చేయగల ఘణాపాటీలు రెవెన్యూ విభాగంలో ఉన్నారు. అందుకు ఉదాహరణలు చెప్పుకోవలసిన అవసరం లేదు. ఎందుకంటే వాస్తవాలు కోకొళ్లలు. తాజాగా 'కూడా' ప్రచురించిన భూముల ఆక్రమణ జాబితా అయితే నేమి... మున్సిపల్ కార్పొరేషన్ ప్రకటించిన ప్రభుత్వ భూముల జాబితా అయితేనేమి... మరి కొన్ని వివాదాలలో ఉన్న నిషేధిత భూములు ప్రైవేట్ వ్యక్తుల చేతికి వెళ్లడం... రెవెన్యూ విభాగంలో కొందరు లంచావదారుల పనులుగా చెప్పవచ్చు. రూ.లక్షల కోట్ల విలువ చేసే భూములు ప్రైవేటుపరం అయ్యాయి. అందుకు రెవెన్యూ విభాగంలో ఎవరో ఒకరు ఏదో ఒక విధంగా సహకరించరానడంలో సందేహం లేదు. ప్రభుత్వ, వక్ఫ్, ఇనాం, ఇరిగేషన్.. తదితర భూములు కాజేసేందుకు పెద్దలకు సహకరించడమే దారుణం. మరీ ఒకటీ, రెండు ఎకరాలతో జీవనం సాగించే సన్నకారు రైతుల భూములను సైతం కాజేస్తున్నారు కొందరు చిల్లర ఉద్యోగులు.

• వివరాలు 2లో



## స్వచ్ఛతా హీ సేవాలో భాగస్వామ్యం అవ్వాలి

**- అక్టోబరు 2న స్వచ్ఛత దివస్ నిర్వహణ**

**- నేడు కలెక్టరేట్ నుండి రాజ్‌వీహార్ వరకు ర్యాలీ, మానవహారం**

**- నగర పాలక కమిషనర్ పివి రామలింగేశ్వర్**



**కర్నూలు మున్సిపల్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అక్టోబర్ 2న స్వచ్ఛ భారత్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించనున్న నేపథ్యంలో నేటి నుంచి వచ్చే నెల 1వ తేది వరకు నగరంలో స్వచ్ఛతా హీ సేవా పేరుతో రోజుకోక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నగర పాలక సంస్థ కమిషనర్ పివి రామలింగేశ్వర్ సోమవారం కోరారు. తొలిరోజు మంగళవారం ఉదయం 7.30 నగర పాలక అధికారులు, సిబ్బంది సచివాలయ కార్యదర్శులతో కలిసి కలెక్టరేట్ నుండి రాజ్‌విహార్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం అక్కడే మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయడం జరుగుతుందన్నారు. ఈర్యాలీకి ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు హాజరవుతారని పేర్కొన్నారు. పరిశుభ్రమైన దేశం, సురక్షిత ప్రజారోగ్యం కోసం నగర పాలకతో కలిసి స్వచ్ఛ హీ సేవా కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని కమిషనర్ కోరారు. అక్టోబర్ 1 వరకు రోజు ఒక కార్యక్రమం నిర్వహించేలా షెడ్యూల్ రూపొందించామన్నారు. పరిసరాల పరిశుభ్రతపై మానవహారాలు స్వచ్ఛత పరుగు, బహిరంగ స్థలాల్లో ప్రతిజ్ఞ, మొక్కలు నాటడం, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా పారిశుద్ధ్యంపై అవగాహన తాగునీటి వనరుల క్లోరినేషన్, ఉద్యాన వనాలు పర్యాటకకేంద్రాల సుందరీకరణ తదితర కార్యక్రమాలు చేపట్టడం జరుగుతందని వెల్లడించారు. అక్టోబరు 2న నగర పాలక కౌన్సిల్ హాల్‌లో స్వచ్ఛభారత్ దివస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.

## మంత్రి కుమారుడిపైనే.. దాడికి యత్నం..!

**: మొన్న ఒక చానల్స్‌లో ఆయనదందా?**

**: మరుసటి రోజే దాడికి యత్నం.**

**: అసలు నంద్యాలో ఏమి జరుగుతోంది?**

**నంద్యాల, సెప్టెంబరు 16, ప్రభాతవార్తప్రతినిధి**

నంద్యాల పట్టణంలో లాఅండ్ఆర్డర్ అదుపుతప్పిందా? లేక అదికారి పార్టిలో ముసులకం పుట్టిందా? లేక తన మీద తండ్రి మీద ఒక చానల్ వచ్చిన కథనాలు డైవర్టు చేయడానికి నంద్యాల్లో హైడ్రామ మొదలు పెట్టారా? అనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. వివరాలోకి వెల్లితే నంద్యాల పట్టణంలో మంత్రి కుమారుడు ఫిరోజ్ పై దాడి కళ కళం రేపుతోంది. ఏకంగా అఫీసు వద్దకు పోయిన కారును ఆపబోగా ఆగక పోవడముతో దాడి చేయడానికి యత్నించాడంటే ఏమిటి వింత ఒక సీనియర్ మంత్రి కుమారడు అదికూడా అదికార పార్టికి చెందిన వ్యక్తిపై దాడి అంటే ఆశా మాశా కాదు. అయితే గత రెండు రోజుల క్రితము అదే మంత్రి కుమారుడిపై పలు ఆరోపనులు వినిపించాయి. దీపము ఉండగనే ఇల్లు చక్కబెట్టుకోవాలనే రీతిలో కథనాలు ప్రచురణ చేశారు. దాని వెలువడిన మరుసటి రోజే అదే వ్యక్తిపై దాడి అంటు



కళ కళలం రేపారు. అయితే దాడి చేసిన వ్యక్తిని పట్టుకుని దేమశుద్ధి చేసిన పోలీసులకు అప్పగించారు. అయితే దాడి చేసింది ఒకరు కాదు ముగ్గురు ఉన్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. అయితే సోమవారము ఉదయం మంత్రికుమారుడు విలేకర్లతో మాట్లాడుతూ తనకు ఓ వ్యక్తి ఫోన్ చేసి తమ నాయుడికి బ్యానర్ ఎందుకు తొలగించారని ప్రశ్నించారని తనకు సంబందము లేదని చెప్పడము జరిగిందని చెప్పారు. అయితే అదే వ్యక్తి తన కార్యాలయం ముంగిటకు వచ్చిన వీడిమో కాల్ చేస్తున్నారని తన అనుచరులు చెప్పగా తాగిన వ్యక్తిని విదలి వేయాలని చెప్పగా వారు వదిలారని చెప్పారు. అయితే అతను కారుకు ఎదురుగా వచ్చిన అద్దాలు పగుల కొట్టడానాకి యత్నించారని అతనిని పట్టుకోగా తనపై దాడి చేయడానికి ప్రయత్నించాడని చెప్పారు. దీనితో అతనిని ఒకటవ పట్టణ పోలీసులకు అప్పగించామని చెప్పారు. ముందుగా ఇది రాజకీయకుట్ర అన్నారు. తర్వాత మాట మార్చారు. పార్టి అన్నాకా సర్వకారణాలు ఉంటాయి. ఎవరి అబిమానము వారికి ఉంటుంద అయితే పార్టిలు ముఖ్యంగా కాదు మిమ్ములను మీరు కాపాడుకోవాలని సూచించారు. అసలు కారణాలు పోలీసుల విచారణలో తెలుతుందని చెప్పారు.



## క్షేత్రపాలనాధికారి ఉత్తర్వులకు తూట్లు పొడిచినట్లేనా..!

**: చరవాణీ ఆలయ ప్రవేశంలో భాధ్యులేవ్వరు...?**

**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్16, ప్రభాతవార్త**

అష్టధశ జ్యోతిర్లింగ క్షేత్రం శ్రీశైలం మహాపుణ్యక్షేత్రం. ఇలా కైలాస క్షేత్రంగా విరాజిల్లుతుంది. తెలుగు రాష్ర ్టలే కాకుండా దేశ విదేశాల నుండి భక్తులు పెద్ద సంఖ్యాలో తరలివస్తుంటారు. ఆశ్రీశైల భ్రమరాంబా, మల్లికార్జున స్వామివార్లను దర్శించుకొని తమ మ్రొక్కలను తీర్చుకొని మనసారా పునితులౌవుతుంటారు. తిరుమల తిరుపతి క్షేత్రం తరువాత ద్వితీయక్షేత్రంగా పేరొందింది. పెద్ద సంఖ్యాలో తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం శ్రీశైలదేవస్థానం ఆధికార యంత్రాంగం నిత్యం విధులను నిర్వరి ్తసు ్తం టుంది. ఈక్రమంలోనే క్షేత్రపాలనాధికారి భద్రత పరమైన అంశాలపై కూడా ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ పాటించవలసిన సూచనలు చేస్తు అప్రమత్తం చేస్తుంటారు. ఈ నేఫధ్యాంలోనే గత నెలలో క్షేత్రపాలనాదికారి ఆలయ ప్రవేశం, దర్శనార్థం లోపలికి ప్రవేశించే వారివద్ద ఎటువంటి చరవాణీలు లోపలికి అనుమతించరాదని లిఖిత పూర్వకమైన లేఖను అధికార యంత్రాంగంకు విడుదల చేసారు. అ లేఖలో శ్రీశైల దేవస్థానము నందు విధులు నిర్వహించనున్న విభాగాధిపతులు, శాఖాధిపతులు మరియు సిబ్బంది ఎవ్వరూ కూడా చరవాణీ తీసుకోని ఆలయ ప్రవేశము చేయరాదని అందుకు విరుద్ధంగా ఆలయప్రవేశము చేసిన యెడల నిభందనలను అనుసరించి సంబందితులపై చర్యలు గైనబడునని తెలియజేయడం జరుగుతుందని అ లేఖలో వివరించారు. ఈ లేఖ సాక్ష్యత్తూ క్షేత్రపాలనాధికారి అనుమతితోనే విడుదల చేయడం జరిగింది. ఈ ఉత్తర్వులను పాటించిం దేవరు..? పాటించని వారేవరు..? ఆలయ ప్రవేశంలో భక్తులు తమ చరవాణిలతో సెల్ఫి ఫోటోలు





దిగుతూ ఉంటే అధికారి లేఖ నిబందనలకు తూట్లు పొడిచినట్లే కధా..? చరవాణీ ప్రవేశంలో భాధ్యులేవ్వరు..? ఇందుకు భాధ్యులైన ద్వితీయశ్రేణి అధికారులపై క్షే త్రపాలనాధికారి చర్యలు ఉపక్రమించక పోవడంలో అంతర్యం ఏమిటి...? అన్నది క్షేత్రంలో చర్చానీయాంశంగా మారింది. పాలన పరమైన అంశాలపై క్షేత్రపాలనాధికారి నియమ నిబందనలు సిబ్బందికి అందరికి ఒకే మాదిరిగా వర్తింపజేసేలా ఉండాలి కధా అంటున్నారు కొందరు ఉధ్యోగులు. నిబందనలు, చర్యలు అనే పధాలను ఉపయేగించేవిఅన్ని అచరణలో సూన్యంగా ఉన్నావని తేటతెల్లపరిచేవిగా చూస్తే ఆలయ ప్రవేశంలో చరవాణీలతో సేల్ఫిలు దిగే ఫోటోలే నిదర్శనం. వీటిపై క్షేత్రపాలనాధికారి భాధ్యులైన వారిపై చర్యలు ఉపక్రమించకుండా మిన్నకుండి పోవడం ఆ ఉధ్యోగులపై లొగుట్టు ప్రేమ, మతలాబు ఏమైన ఉందా...? అనేది నిగ్గు తేలాల్సి ఉంది. పాలనాపరమైన నిబందనలు, చర్యలు వర్తిసా ్తయని బావిస్తే చర్యలు ఎవరిపై ఉండబోతున్నాయే వేచిచూడాల్సి ఉంది.

**ఈఓ డి.పెద్దిరాజు వివరణ:** చరవాణీలు అలయప్రవేశం చేయడంపై సంబంది అధికారులపై ఎటువంటి చర ్యలు గైకొంటున్నారని వివరణ కొరేందుకు చరవాణీ ద్వారా ప్రభాతవార్త ప్రయత్నించగా ఈఓ స్పదించలేదు.

## అంతం కాదు.. ఇది అరంభం

(మొదటి పేజీ తరువాయి ) :

అరుతడి పంటలకు సాగునీరు అందించే ఉద్దేశంతో ఈ చెరువు నిర్మాణం ఏర్పాటు చేశారు. 2005 సంవత్సరంలో సీఎంగా వైయస్ రాజశేఖరరెడ్డి, ఎమ్మెల్యేగా గౌరు చరితారెడ్డి ఉన్నప్పుడు మద్దిగుండం చెరువు వరద ఉధృతికి చెరువు కట్ట తెగిపోవడంతో చెరువు కింద పంట పొలాలు ఉండడంతో.. యుద్ధ ప్రాతిపదికన రూ.25లక్షల వ్యయంతో తాత్కాలిక రింగ్‌బండ్ ఏర్పాటు చేశారు. అదేవిధంగా రూ.10లక్షల వెడల్పుతో అడుగు వెడల్పు పనులు, ప్రత్యేకంగా తూము మరమ్మతులకై రూ.27లక్షలు, ఒక కోటి 40లక్షలతో కట్ట మరమ్మతులు చేపట్టారు. అనంతరం పూర్తిస్థాయిలో చెరువు మట్టికట్ట ఎత్తు, వెడల్పు కోసం కోటి 40లక్షల రూపాయలతో మరోసారి చెరువు పనులు జరిగాయి. లక్షల నిధులతో నీరు మీరు కార్యక్రమం కింద చెరువు పనులు జరిగాయి. మద్దిగుండం చెరువు నిర్మాణం దాదాపు 70లక్షలతో పూర్తి అయితే మరమ్మతుల కోసం రూ3కోట్ల,50లక్షలు ఖర్చు చేయాల్సి వచ్చింది. అయినా రైతులకు పూర్తిస్థాయిలో పంట పొలాలకు నీరు అందడం లేదు. ప్రధానంగా చెరువుకు ఉన్న రెండు తూముల్లో ఒక తూము సక్రమంగా పని చేయకపోవడంతో తూము కిందికి పైకి దిగదు. దీంతో కొన్ని సంవత్సరాలుగా చెరువునీరు వృథాగా పోతుంది. ఎంత వృథాగా పోతుందంటే సంవత్సరం పాటు చెరువులో నిల్వ ఉండాల్సిన సాగునీరు జూన్‌లో చెరువు నిండితే జూలైకి చెరువు ఖాళీ అవుతుంది. అంటే కేవలం ఒక నెల మాత్రమే చెరువులో నీరు నిల్వ ఉంటుంది. దీనికి కారణం తూము సమస్య. ఈ సమస్యను పట్టించుకునే వారు లేదు. గతంలో తూము నిర్మాణం కోసం రూ.27లక్షలు మంజూరు అయినా తూము సమస్య పరిష్కారం కాలేదు. దీంతో ఇప్పుడు సమస్య జలకనూరు, సుంకేసుల రెండు గ్రామాల మధ్య జలయుద్ధం అరంభమైంది. ఇటీవల జలకనూరు, సుంకేసుల గ్రామాల రైతులు కొట్టుకునే స్థాయికి చేరుకున్నారు. ఇరు గ్రామాల రైతులు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద, మైనర్ ఇరిగేషన్ కార్యాలయం వద్ద ధర్నాలు చేపట్టి తమ గోడును వెల్లబోసుకున్నారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి, జిల్లా ఎస్పి రానాసింగ్ ఇరువురు వెంటనే జోక్యం చేసుకుని మైనర్ ఇరిగేషన్, విద్యుత్‌శాఖ, పోలీసు శాఖ ముగ్గురితో కూడిన త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కరించాలని అదేశించారు. దీంతో త్రిసభ్య కమిటీ మద్దిగుండం చెరువును పరిశీలించారు. అనంతరం మిడుతూరు తహశీల్దార్ కార్యాలయంలో జలకనూరు, సుంకేసుల గ్రామాల రైతుల అభిప్రాయాలను తీసుకున్నారు. తాము చెరువునీరు వాడుకునే హక్కు ఉన్న రైతులమని, చెరువు నిర్మాణం కోసం తాము కాంట్రిబ్యూషన్ కట్టామని, ప్రతి యేడాది నీటిపన్ను కడుతున్నామన్నారు. ఒక తూము సక్రమంగా లేనందున నీరు వృథా అవుతుందని, దానికి తోడు సుంకేసుల గ్రామాల రైతులు చెరువుకు పైపులు వేసుకుని విద్యుత్ మోటార్లతో తమ పొలాలకు నీరు తరలించుకెళ్తున్నారని, వారి చర్యల వల్ల ఒక నెలలోనే చెరువునీరు ఖాళీ అవుతుందన్నారు. అంతేకాకుండా పైపులతో పూర్తిస్థాయిలో నీరు తరలిస్తున్నందుకు చెరువు కట్ట కూడా దెబ్బతింటుందని, అక్రమంగా చెరువుకు వేసిన విద్యుత్ మోటార్లను తొలగించాలని జలకనూరు రైతులు త్రిసభ్య కమిటీకి తెలియజేశారు. అదేవిధంగా సుంకేసుల గ్రామ రైతుల మాటల్లో వివరాలిలా ఉన్నాయి. దాదాపు 20 సంవత్సరాలుగా మేము చెరువుకు మోటార్లు వేసుకుని నీరు వాడుకుంటున్నామని, వాడుకోకూడదు అనేది వారి శిలాశాసనం కాదని, మా పొలిమేరలో చెరువు ఉంది, నీరు వాడుకోకూడదా అంటూ ప్రశ్నించారు. ఇప్పటికే ఒక్కో రైతు రూ.15లక్షలు పెట్టుబడి పెట్టి మోటార్లు, పైపులు తెచ్చుకున్నారని, 20 సంవత్సరాల క్రితం అడ్డుకోవచ్చు కదా అంటూ ప్రశ్నించారు. ఇపుడు నీరు వాడుకోవద్దంటే ఎలా, మేమంతా ఎక్కడికి పోవాలి, ఈ నష్టం ఎవరు భరిస్తారని ప్రశ్నిస్తున్నారు. జలకనూరు గ్రామ రైతులు కూడా ఎస్ఆర్‌బిసి కాలువకు పైపులు వేసుకుని సాగునీరు వాడుకుంటున్నారు కదా, మేమేమి అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామా ? ఇపుడు ప్రభుత్వం మారిందని ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటే ఎలా అని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇరువురి వాదనలు విన్న త్రిసభ్య కమిటీ నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు పంపుతూ ప్రస్తుతం పొలాలపై పంటలు ఉన్నందున ఏ నిర్ణయం తీసుకున్నా రైతులు నష్టపోతారని కమిటీ అభిప్రాయపడింది. వచ్చే యేడాది పంట సమయానికల్లా సమస్య పరిష్కారం ఎనుగొంటామని, అంత వరకు రెండు గ్రామాల రైతులు శాంతియుతంగా ఉండాలని కోరింది. అయితే ఇంతటితో ఈ సమస్య పరిష్కారమయ్యేనా, ఇది అంతం కాదు, అరంభం లాంటిది. ఎందుకంటే పొలాలన్నీ వర్షం పైనే అధారపడి ఉన్నాయి. ముఖ్యంగా చెరువుకు మోటార్లు వేసినపుడు మైనర్ ఇరిగేషన్ అధికారులు స్పందించి, అపుడే వ్యవహరించి ఉంటే ఇపుడు చెరువుకు 60 మోటార్లు ఉండేవి కావు. అదేవిధంగా విద్యుత్ స్తంభాలు ఎక్కడ వేసుకుంటారనే విషయం విద్యుత్ శాఖ అధికారులు గుర్తించి ఉంటే సమస్య ఇందాక వచ్చేది కాదు. లక్షలు పెట్టుబడి పెట్టి ఇపుడు ఇది పద్ధతి కాదంటే తాము అంగీకరించమని రైతులు అంటున్నారు. ఈ సమస్యకు కారణం మైనర్ ఇరిగేషన్, విద్యుత్ శాఖ అధికారులదా అనే దానికి ఎలాంటి సందేహం లేదు. గతంలో తూములో వరిగడ్డిని తొక్కేందుకు వెళ్లిన రైతుకు ఊపిరి అడక అక్కడికక్కడే ప్రాణం వదిలాడు. ఇపుడు కూడా రైతులు తూము నుంచి వృథా నీటిని అరికట్టడానికి తూములో వరిగడ్డిని తొక్కుతున్నారు. ఏ పొరబాటు జరిగినా మరో ప్రాణం బలి కావాల్సిందే. చెరువు కాలువలు కూడా తెగిపోయి నీరంతా వృథాగా పోతుంది. మరోవైపు ప్రజాప్రతినిధుల పరిస్థితి ఎలా ఉందంటే ముందు నుయ్యి వెనుక గొయ్యిలా ఉంది. ఏదైనా ఒక సమస్య పరిష్కారం చేస్తే ఒకరితో నిష్టూరం కాక తప్పదు. కానీ ఇది రెండు గ్రామాల మధ్య సమస్య. ఎవరినీ దూరం చేసుకోలేని పరిస్థితి. ఇపుడు తాత్కాలికంగా రైతులు నిశ్శబ్ధంగా ఉన్నా పంట సమయానికి మళ్లీ సమస్య మొదటికి వస్తుంది. అధికారులు, ప్రజాప్రతినిధులు దూరదృష్టితో ఇప్పటి నుంచే సమస్య పరిష్కారానికై పావులు కదపాలి. లేదంటే ఇది ఎందాక వెళ్తుందో..

## మండల అభివృద్దే తమ ధ్యేయం : ఎంపిపి నూర్జహాన్



**హొళగుంద,సెప్టెంబరు 16,ప్రభాతవార్త**

మండల అభివృద్దే తమ ధ్యేయమని ఎంపిపి నూర్జహాన్ అన్నారు. సోమవారం హొళగుందలోని బసవేశ్వర గుడి నుండి శరణప్ప ఇంటివరకు సిసిరోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ఎంపిపి నిధుల నుండి గ్రామంలో సిసిరోడ్డు పనులు చేపడుతున్నామన్నారు. అలాగే మండల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తనయుడు ఈసా, ఎంపిటిసిలు కెంచప్ప,మల్లయ్య,రమేష్,కాలనీవాసులు అబ్దుల్లా,హనీఫ్,ఉసేన్‌పీరా, అబ్దుల్ సలాం,అమీద్,రహంతుల్లా,గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మిలాదున్ నబీ వేడుకలు



**హొళగుంద,సెప్టెంబరు 16,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన హొళగుందతో పాటు ఎల్లార్తి,గజ్జహళ్లి తదితర గ్రామాల్లో మిలాదున్ నబి వేడుకలు సోమవారం అంగరంగ వైభవంగా జరిగాయి. మిలాదున్ నబీ పండుగ సందర్భంగా మహమ్మదీయ మస్జిద్ నుంచి పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. నురని మస్జిద్ నుంచి చిన్నారులు.కమిటీ సభ్యులు,పెద్దలందరు కలిసికట్టుగా ర్యాలీ చేపట్టారు. అలాగే అబ్బాసీయ ఖలీఫా,హరూన్ అల్-రషీద్ తల్లి అల్-ఖైజురన్ తన కాలంలో ఇస్లామీయ ప్రవక్త యగు మహమ్మద్ యొక్క జన్మతిథిని పురస్కరించుకుని,మౌలీద్ షరీఫ్(ప్రవక్త జయంతి ఉత్సవాలు) ప్రారంభించిందని మహమ్మద్ ప్రవక్త జన్మించిన ఇంటిని ఖైజురన్ ఓ ప్రార్థనాలయంగా మార్పు చేసిందని మహమ్మద్ ప్రవక్త పరమ పదించిన నాలుగు శతాబ్దాల వరకు జన్మదినోత్సవాన్ని ఎవరూ జరుపుకున్నట్లు ఆధారాలు లభించలేదని మత పెద్దలు తెలిపారు. తరువాతనే ఇవి ఈజిప్టులో ఆరంభమైనవని ఫాతిమిద్ ఖలీఫాల్ కాలంలో వీరు మహమ్మద్ ప్రవక్త కుమార్తె యగు ఫాతిమా జహ్రా వంశస్తులు వీరు మొదట మిలాదున్ నబీ ఉత్సవాలను ప్రారంభించారన్నారు. ఈ ఉత్సవాలు సూఫీ తరీఖాలకు అనుగుణంగా ఉండేవని ఈ ఉత్సవాలు దిన సమయాన జరుపుకునే వారు ఈ ఉత్సవాలలో అహలె బైత్(మహమ్మద్ ప్రవక్త వంశస్తులు)కు ప్రధాన ప్రాముఖ్యం ఇచ్చేవారన్నారు. ఖురాన్‌ను పఠించేవారని ఇతర సాంప్రదాయక కార్యక్రమాలు నిర్వహించేవారన్నారు. చరిత్రలో సున్నీ ముస్లింలలో మొదటి ఉత్సవాలు 12వ శతాబ్దం సిరియాలో నూరుద్దీన్ ఆద్వర్యంలో జరిగాయన్నారు. స్పెయిన్,మొరాకోలో జరిగాయని అయ్యూబీల కాలంలో తాత్కాలికంగా ఆపబడినా ఇవి కుటుంబాల ఉత్సవాలుగా మారాయన్నారు. కానీ సలాహుద్దీన్ అయ్యూబీ బావయైన ముజఫ్ఫరుద్దీన్ ఆద్వర్యంలో తిరిగి అధికారికంగా 1207ఇరాక్‌లోని మోసుల్ పట్టణంలో మౌలీద్ లేదా మిలాద్ ఉత్సవాలు ఆరంభమయ్యాయని ఈ ఉత్సవాలు ఇలా ప్రపంచమంతటా ప్రపంచమంతటా వ్యాపించాయన్నారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ మహమ్మదీయా నుండి శాలిఫజాల్ సాబ్,శారీ మస్తాన్ అలీ,షబ్బీర్ షలీ,రహంతుల్లా,చలి సుభాన్,అలం భాష,మెహబూబ్ భాష,హబీబుల్లా, అమీర్,బిటి కాసీం,టిప్పు,కెపి పీరన్న,ఎం హుసేన్ పీరా,బడేసాబ్,సులేమాన్,దాదావలి,శాలి ఫకుర్సాబ్,షబీర్సాబ్,రహంతుల్లా,నూరాని,మసీదు కమిటీ సభ్యులు,యువత తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల కాపరి కూతురికి ఎంబిబిఎస్ సీటు



**హొళగుంద,సెప్టెంబరు 16,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామానికి చెందిన మాల ఈరన్న,శేఖమ్మ దంపతుల పెద్దకుమార్తె రమ్యశ్రీ ఇటీవల విడుదలైన నీట్ ఫలితాల్లో 536/720 మార్కులు సాధించి స్టేట్‌లో 5540వ ర్యాంకు,ఆల్ ఇండియాలో 155268వ ర్యాంకు సాధించి ఎంబిబిఎస్ సీటు సాధించింది. తిరుపతిలోని పద్మావతి మెడికల్ ఉమెన్స్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు రావడంతో తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులు విద్యార్థిని రమ్యశ్రీని అభినందించారు. వీరి తండ్రి వృత్తి రీత్య గొర్రెల కాపరిగా,తల్లి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. రమ్యశ్రీకి ఉచితంగా ఎంబిబిఎస్ సీటు రావడం పట్ల బంధువులు, అన్నదమ్ములు సంతోషం వ్యక్తం చేశారు. రమ్యశ్రీ బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తల్లిదండ్రలు,బంధువులు,గ్రామస్తులు కోరుకున్నారు.

## రెవెన్యూ మోసాలు..!

(మొదటి పేజీ తరువాయి ) :

చదువురాని సన్నకారు రైతులు రెవెన్యూ రికార్డులను పరిశీలించుకునే పరిస్థితిలో లేరు. అంతేగాక కొందరు సన్నకారు రైతులు కరువు నేపథ్యంలో పట్టణాలకు వెళ్లి వలస కూలీల జీవనాల సాగిస్తున్నారు. అలాంటి వారి భూములకు నకిలీ పట్టాదారు పాసుపుస్తకాలు తయారు చేస్తున్నారు. సదరు నకిలీ పుస్తకాలతో ప్రభుత్వం నుంచి వచ్చే క్రాప్ లోన్, రుణమాఫీ విత్తనాలు, ఇతర సబ్సిడీలు పొందుతున్నారు. చివరకు విషయం బయటపడుతున్న తరుణంలో ఆ భూమి రాజకీయ నాయకులకు అమ్మేసి చేతులు దులుపుకుంటున్నారు. తీరా యజమాని అయిన సన్నకారు రైతు విషయం తెలుసుకొని నా పొలానికి వేరే యజమానులు వచ్చారని అడిగే సమయానికి ఆ భూమి కబ్జాకోరు అయిన బడా రాజకీయ నాయకుడి చేతిలో ఉంటుంది. అప్పుడు ఏం చేయాలి ఆత్మహత్య చేసుకోవాలా..? అదే వలస కూలీగా పట్నంలో హమాలీగా బతకాలా..? ఇలాంటి సంఘటనలు చాలా జరుగుతున్నాయి. తాజాగా కర్నూలు మండలంలో ఎదురూరు విఆర్‌ఓ నకిలీ పట్టాదారు పాసుపుస్తకం తయారు చేశాడని అనే వివాదం తెరపైకి వచ్చింది. పోలం యజమానికి అవగాహన లేకపోవడంతో అతని పట్టాదారు పాసుపుస్తకాన్ని మరో వ్యక్తి పేరున మార్చాడు. ఆ వ్యక్తి పట్టాదారు పుస్తకం ఉపయోగించి ప్రభుత్వం నుంచి పొందాల్సిన లాభాలు పొందాడు. చివరికి విషయం తెలుసుకున్న అసలు యజమాని కర్నూలు రూరల్ మండలం ఎమ్మార్వో రమేష్ బాబుకు ఫిర్యాదు చేయడంతో ఆయన విచారించి కర్నూలు తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అక్కడ కేసు నమోదు అయింది.

నకిలీ పట్టాదార్ పాస్ పుస్తకాల వ్యవహారం గతంలో కృష్ణగిరి మండలంలో తీవ్రస్థాయిలో జరిగింది. అప్పుడు కొందరిపై చర్యలు కూడా తీసుకున్నారు. ఇక కల్లూరు మండలంలో ఒక మసీదు భూమికి సంబంధించి ఎన్‌ఓసీలు విచ్చలవిడిగా జారీ చేశారు. ఆ ఎన్ ఓసీలతో ఓ మహిళా సబ్ రిజిస్టర్ సదరు మసీదు భూమిని పదుల సంఖ్యలో రిజిస్ట్రేషన్లు చేశారు. ఆ విషయంలో సదర మహిళా సబ్ రిజిస్టర్ సస్పెన్షన్ గురయ్యారు. కర్నూలు మండల పరిధిలోని నందికొట్కూరు రోడ్డులో గార్గేయపురం వరకు ఇరువైపులా ఉన్న రియల ఎస్టేట్ వెంచర్లలో చాలావరకు ప్రభుత్వ నిషేధిత భూములే ఉండటం గమనార్హం. దీంతో సదరు భూములను అమ్మినా కొన్నా చెల్లవని కర్నూలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పత్రికా ప్రకటన ఇచ్చింది. అందులో ఒకే రియల్ ఎస్టేట్ సంస్థకు రుద్రవరం, పసుపుల, నందనపల్లి గ్రామపంచాయతీల పరిధిలో 80 ఎకరాలకు పైగా భూములను తప్పుడు మార్గంలో కట్టబెట్టారు. ఈ విషయం సైతం 'కూడా' ప్రకటించిన ప్రకటనలో ఉంది. ఇప్పటికే ఆ భూములు తప్పుడు రిజిస్ట్రేషన్ కావడానికి కొందరు రెవెన్యూ ఉద్యోగులు సహకరించారని చెప్పక తప్పదు. కర్నూలు మండల పరిధిలోని రుద్రవరం, నందనపల్లి, తాండ్రపాడు, పసుపుల ప్రాంతాలలోని నిషేధిత భూములు రియల్ ఎస్టేట్ వెంచర్లు గెలిచాయి. సదర భూములు రిజిస్ట్రేషన్ కావటానికి రెవెన్యూ ఉద్యోగులు ఇచ్చిన తప్పుడు పత్రాలు కారణమన్న ఆరోపణలు ఉన్నాయి. ఇలా రెవెన్యూ విభాగంలో జరిగిన వ్యవహారాలను పరిశీలిస్తూ పోతే విస్తుగొలిపే నిజాలు బయటకు వస్తాయి. ఇప్పటికైనా రెవెన్యూ విభాగాన్ని కట్టడి చేస్తే కొంతమేరకు అయినా పరిస్తితి మెరుగుపడే అవకాశం ఉంది.

## పంట నమోదు, ఈకేవైసీ తేది పొడుగింపు -ఏడీఏ



**గోనెగండ్ల సెప్టెంబరు 16 ప్రభాతవార్త**

ఖరీఫ్ 2024 సంవత్సరానికి పంట నమోదు మరియు ఈకేవైసీ తేదిని సెప్టెంబరు 23 వరకు పొడిగించడమైనదని ఎమ్మిగనూరు సహాయ వ్యవసాయ సంచాలకులు యస్ మహమ్మద్ ఖాద్రి తెలిపారు. ఈ సందర్భంగా ఏడీఏ మహమ్మద్ ఖాద్రి,గోనెగండ్ల ఏవో హేమలత మాట్లాడుతూ పంట నమోదు పూర్తి అయి ఇంతవరకు ఈకేవైసీ చేయించుకొని రైతులు తమ గ్రామాల్లోని రైతు సేవా కేంద్రంలోని సిబ్బందిని స ప్రదించి ఈకేవైసీ తప్పకుండ చేయించుకోవాలని అన్నారు.ఎమ్మిగనూరు డివిజన్‌లో పంట నమోదు 98 శాతం పూర్తి అయిందని వారు తెలిపారు. ఈకేవైసీ ఇప్పటివరకు 73 శాతం పూర్తి అయిందని అన్నారు.అలాగే రైతులు ఈకేవైసీ పూర్తి చేసుకుంటేనే ప్రభుత్వ పథకాలు,పంట బీమా,ఏదైనా పంట నష్టం,సున్నా వడ్డీ,పంట రుణాలు,పండించిన పంట కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు.కావున పంట నమోదు చేసుకున్న రైతులందరు తప్పకుండా ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని ఆయన తెలిపారు.అనంతరం హెచ్ కైరవాడి గ్రామంలోని ఈకేవైసీ నమోదును ఏడీఏ మహమ్మద్ ఖాద్రి,ఏవో హేమలత పరిశీలించారు. ఈకార్యక్రమంలో సచివాలయం సిబ్బంది,రైతులు పాల్గొన్నారు

## శాంతివైపు నడిపిన మహోన్నత వ్యక్తి.. మహమ్మద్ ప్రవక్త..!

**:- తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్,వైకుంఠం జ్యోతి దంపతులు**

**ఆలూరు,సెప్టెంబరు 16,ప్రభాతవార్త**



దాతృత్వం,క్రమశిక్షణ,శాంతివైపు నడిపిన గొప్ప మహోన్నత వ్యక్తి..మహమ్మద్ ప్రవక్త..అని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్,వైకుంఠం జ్యోతి దంపతులు అన్నారు. సోమవారం పట్టణంలోని ముస్లిం సోదర, సోదరీమణులు మహమ్మద్ ప్రవక్త జన్మదినం మిలాదున్ నబీ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదృత్వం,క్రమశిక్షణ,శాంతి, సోదరభావాలతో మనుగడ సాగించడం దైవత్వంతో సమానమన్నారు. దివ్య ఖురాన్ బోధనలతో మానవాళిని ప్రభావితం చేసి సమాజాన్ని హింస,ద్వేశాల నుంచి విముక్తి చేశారన్నారు. ఆయన చూపిన శాంతి,ఐక్యత,మానవతా మార్గాల నుంచి స్ఫూర్తిని పొందుదామని,పేదలు,నిస్సహాయులకు అండగా నిలుద్దామని వారన్నారు. అలాగే మండల పరిధిలోని మొలగవల్లి,పెద్దహోతూరు, కమ్మరచేడు, ఆలూరు,కురుకుంద,ముద్దనగేరి తదితర గ్రామాల్లో ముస్లిం సోదరులు మిలాదున్ నబీ పండుగ సందర్భంగా ఒకరినొకరు అలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## వైభవంగా మిలాదున్ నబీ పండుగ



**పత్తికొండ,సెప్టెంబరు 16,ప్రభాతవార్త :** పట్టణంలో మిలాదున్ నబీ పండుగను ముస్లిం సోదరులు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ముస్లిం సోదరులు పెద్దమసీదు నుండి నాలుగు స్థంబాల మీదుగా అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ముస్లిం మడ్డిగేరికి చెందిన ముస్లిం సోదరుడు పాల భాష ముస్లిమ్స్ వీధి నుండి టిఎండి హుస్సేన్ హ్యాపీ హోమ్ ఇబ్రహీం బండిగేర్ నుండి బండి మస్తాన్,చిన్నహుల్తి షేక్షావలి,కాంగ్రెస్ పార్టీ నుండి షబ్బీర్ భాషలు ర్యాలీలో పాల్గొన్నారు. ఎలాంటి సంఘటనలు జరుగకుండ పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## కల్లుకుంట గ్రామాన్ని సందర్శించిన మండల మేజిస్ట్రేట్

**పెద్దకడుబూరు,సెప్టెంబరు 16,ప్రభాతవార్త**



మండల పరిధిలో కల్లుకుంట గ్రామంలో ఇటీవల దళిత గోవిందమ్మపై బిసి కులస్తులు దాడి చేయడంతో ఆ గ్రామంలో సిఐ ఆదేశాల మేరకు ఎస్ఐ నిరంజన్‌రెడ్డి ఆద్వర్యంలో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు. ర్యాలీలు,ధర్నాలకు అనుమతిని నిరాకరించారు. సోమవారం మండల మేజిస్ట్రేట్ తహశీల్దార్ శ్రీనాథ్,ఎస్ఐ నిరంజన్‌రెడ్డి,డిప్యూటీ తహశీల్దార్ మహేష్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మహేష్‌లు కల్లుకుంట గ్రామంలో కొనసాగుతున్న పోలీస్ పికెటింగ్‌ను పరిశీలించారు. తదుపరి చర్యలపై చర్చించారు. ఉన్నతాధికారుల ఆదేశాలను తప్పకుండ పాటించాలని గ్రామస్తులను కోరారు.

## ఘనంగా మిలాదున్ నబీ వేడుకలు

**పెద్దకడుబూరు,సెప్టెంబరు 16,ప్రభాతవార్త**



మహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవం సందర్భంగా పెద్దకడుబూరు మండలంలో ముస్లిం సోదరులు మిలాదున్ నబీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే కొత్త దుస్తులు ధరించి ఈద్గ,మసీదుల దగ్గర ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండల పరిధిలో కల్లుకుంట, మేకడోన, బసలదొడ్డి, పెద్దకడు బూరు, హెచ్ మురవని తదితర గ్రామాల్లో ముస్లిం సోదరులు మిలాదున్ నబీ పండుగ సందర్భంగా మహమ్మద్ ప్రవక్త జెండాలను చేత పట్టుకుని ర్యాలీ చేపట్టారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మహమ్మద్ ప్రవక్త బోధనలకు అనుగుణంగా ప్రతి ముస్లిం సోదరుడు నడుచుకోవాలని ముస్లిం మత పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిఇక సంఖ్యలో ముస్లిం యువత పాల్గొన్నారు.

## శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న బాంబే హైకోర్టు న్యాయమూర్తి

**శ్రీశైలంప్రాజెక్టు,సెప్టెంబర్16,ప్రభాతవార్త**




అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహాపుణ్యక్షేత్రంను సోమవారంనాడు బాంబే హైకోర్టు న్యాయమూర్తి వినయ్‌జోషి శ్రీశైల మల్లన్న దర్శనార్థమై కుటుంబ సమేతంగా శ్రీశైలంకు చేరుకున్నారు.వారికి ఆలయ రాజగోపురం వద్ద దేవస్థానం ఈఓ డి.పెద్దిరాజు ,ఆధికారులు సాదర స్వాగతం పలికారు.అనంతరం శ్రీస్వామిఅమ్మవారి ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం వారికి అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ప్రాకార మండపంలో అర్చకస్వాములు, వేదపండితులు ఘనంగా సత్కరించి లడ్డు ప్రసాదాలను అందజేసారు.

## నిత్యన్నదాన వితరణ పథకానికి దాతలు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్16,ప్రభాతవార్త**

శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్యర్యంలో నిర్వహిస్తున్న నిత్యఅన్నదాన వితరణ పథకంనకు సోమవారంనాడు సుశాంత్ తానాజివాగ్మోడ్,మహరాష్ట్ట బైకుడ్డి సుబాష్‌రెడ్డి,కర్నూలు వారు రూ.1,00,011/-ల విరాళంను దేవస్థానం పర్యవేక్షకురాలు టి.హిమబిందుకు అందజేసారు.విరాళం అందజేసిన దాతలకు దేవస్థానం తరుపున దాతకు తగు రశీదు,ప్రసాదాలు,శేషవస్త్రం అందజేసి ఘనంగా సత్కరించారు.

## ఎదురుపాడులో ముమ్మరంగా పారిశుద్ద్య పనులు



**కొత్తపల్లి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్తః** మండలంలోని ఎదురుపాడు గ్రామంలో గ్రామ సర్పంచ్ షేక్ నాజియా ఆధ్వర్యంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు చేపట్టారు. గ్రామంలో ఎక్కడా మురుగు నిల్వకుండా చర్యలు చేపట్టారు. దోమల వ్యాప్తిని నివారించేందుకు సాయంత్రం సమయంలో ఫాగింగ్ చేయిస్తున్నారు. గ్రామంలో సురక్షితమైన మంచినీటిని అందించేందుకు నీటి సరఫరా పైపుల్లో క్లోరినేషన్ చేసే విధంగా చర్యలు చేపట్టారు. గ్రామంలో ఎక్కడ పారిశుద్ద్యం లోపించకుండా ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. విద్యుత్ దీపాలు వెలగని ప్రదేశంలో నూతన దీపాలను ఏరా ్పటు చేశామన్నారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా మా దృష్టికి తీసుకురావాలని అలా వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తానని ఆమె భరోసా ఇచ్చారు. గ్రామంలో అభివృద్ధి జరగాలంటే ప్రజలు కూడ పంచాయితీకి సహకరించాలన్నారు.

## రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

**ఆదోనిలీగల్, సెప్టెంబర్16, ప్రభాతవార్త;** కోసిగి-ఐరన్‌గల్ రైలే ్వస్టేషన్ల మధ్య కి.మీ. 523/4042 డౌన్ ట్రాక్‌లో బలకుంది కోసిగియ్య(52) అనే వ్యక్తి సోమవారం మధ్యాహ్నం 1;30 గంటల సమయంలో గూడ్స్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడని రైలే ్వ పోలీసులు సర్వేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు ఆయన ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడిది కోసగి గ్రామంని, తాగుడుకు బానిసై జీవితంపై విరక్తి చెంది గూడ్స్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు విచారణలో తేలిందన్నారు. కేసు నమోదు చేసుకున్నట్లు చెప్పారు.

## మహమ్మద్ ప్రవక్త జీవనం మానవాళికి ఆదర్శం

**పాములపాడు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్తః** మహమ్మద్ ప్రవక్త జీవనం సమస్త మానవాళికి ఆదర్శనీయమని భానుముక్కల మోమిన్ మసీద్ ముతవల్లి అబ్దుల్ మజీద్ అన్నారు. సోమవారం మహమ్మద్ ప్రవక్త జయంతిని పురష్కరించుకొని మండల పరిధిలోని భానుముక్కల గ్రామంలోని మోమిన్ మసీదు నందు ప్రవక్త సూచన మేరకు అల్లా పంపిన పవిత్ర గ్రంథం ఖురాన్‌ను చిన్నారులకు చదివించారు. ఈసందర్భంగా మోమిన్ మసీద్ ముతవల్లి అబ్దుల్‌మజీద్ కాజిమయ్య, తలారి మౌలాలి, మహబూబ్ బాషా మాట్లాడుతూ ప్రతి ముస్లీం మహమ్మద్ ప్రవక్త సూచనలను పాటించాలన్నారు. శాంతిమార్గంతోనే అల్లా ప్రేమను పొందవచ్చని సూచించారు. ప్రతి ముస్లీం నమాజ్ ఉపవాసంలతో పాటు సమాజంలో అందరితో మంచిగా మెలగాలని, చెడు ఆలోచనలకు దూరంగా ఉండాలని, తోటి వారికి సేవ చేయాలని అన్నారు.

## పొంచివున్న ప్రమాదం

**కొత్తపల్లి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్తః** ఆత్మకూరు పట్టణం నుంచి కొత్తపల్లి వెళ్లే మార్గంలో భవనాశి సమీపంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు ఇనుపకడ్డీ రహదారికి అడ్డంగా ప్రమాదం పొంచి ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈరహదారిపై సుదూరు ప్రాంతాల నుంచి ప్రతే ్యక బస్సుల్లో కొలనుభారతి, సంగమేశ్వరం క్షేత్రాలకు వెళ్తుంటారు. యమారితే చెట్టు మధ్యలో ఉన్న చెక్‌పోస్ట్ కడ్డీ కనబడక పెను ప్రమాదం జరిగే అవకాశముంది. సంబంధిత అధికారులు స్పందించి చెక్‌పోస్ట్ కడ్డీని రహదారికి అడ్డంగా లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

## బనగానపల్లెలో ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

**- పట్టణంలోని ప్రధాన కూడళ్ల వెంట కొనసాగిన ముస్లింల ర్యాలీ**



**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్16, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలో మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకుని స్థానిక ముస్లింల సోదరులు మిలాద్ ఉన్ నబీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ముస్లింలకు తమ ఆరాధ్య దైవంగా భావించి, ఆదరించి, గౌరవించే మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం ముస్లిం సోదరులు బనగానపల్లె పట్టణంలో మిలాద్ ఉన్ నబీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు ఉదయం 11గంటలకు నవాబు కూడలి వద్ద శ్రీ దస్తగిరిస్వామి దర్గా నుంచి ముస్లింల మతగురువు, దస్తగిరిస్వామి పీఠాధిపతి అబ్దుల్ హుస్సేన్ సాహెబ్ వారి కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద సంఖ్యలో ముస్లింలు వెంట రాగా దర్గా నుంచి పాదయాత్రగా బయలుదేరి పాంచ్‌కమాన్ మసీదుకు చేరుకున్నారు. ఈ ఊరేగింపులో ముస్లింలు సోదరులు పెద్దఎత్తున భక్తిగీతాల మధ ్య వాహనాల పై ముస్లింల పవిత్ర ప్రార్థనా మందిరాలైన మక్కా, మదీనా పోలిన నమునాలను ప్రదర్శిస్తూ పెట్రోల్‌బంకు ప్రధాన కూడలి, ఆస్థానం, పాతపోలీస్‌స్టేషన్, పాతబస్టాండ్ మీదుగా జుర్రేరు గట్టున ఉన్న పాంచ్‌కమాన్ మసీదు వద్ద ఏర్పాటుచేసిన వేదిక వద్దకు చేరుకున్నారు. ఈ ఊరేగింపులో చిన్న పిల్లలు, యువత ఉత్సాహంగా పాల్గొని ప్రవక ్త జన్మదినాన్ని అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఈ మేరకు పలు చోట్ల స్వీట్లు, పండ్లను పంపిణీ చేశారు. బనగానపల్లె మండలం, పట్టణ గణేష్ ఉత్సవ కమిటీ గౌరవ సలహాదారులు టంగుటూరి శీనయ్య, బనగానపల్లె అర్బన్ సీఐ కృష్ణయ్య యాదవ్‌లు ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని పెట్రోల్‌బంకు కూడలి వద్ద ముస్లిం సోదరులకు బిస్కెట్ ప్యాకెట్లను అందజేసి ప్రవక్త జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాంచ్‌కమాన్ మసీదు వద్ద ఏర్పాటుచేసిన వేదిక నుంచి పీఠాధిపతి అబ్దుల్ హుస్సేన్ సాహెబ్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త ప్రపంచానికి శాంతి, సౌభ్రాతృత్వాలను, సోదర భావాన్ని బోధించారని ఆయన గుర్తు చేశారు. ఈ మేరకు వారు నడిచిన మార్గంలో పయణిస్తూ ప్రపంచ మానవళి శ్రేయస్సు కోసం ప్రార్థించాలని సూచించారు. మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని సన్మార్గంలో నడుస్తూ వారి బోధనలను సార్థకం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు

**గోనెగండ్ల సెప్టెంబరు 16 ప్రభాతవార్త :** ప్రపంచ శాంతి కోసం జన్మంచిన ఇస్లాం మత స్థాపకులు మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా సోమవారం మండల కేంద్రమైన గోనెగండ్లలో ముస్లీంలు మిలాద్ ఉన్ నభి పండుగాను ఘనంగా జరుపుకున్నారు.అలాగే మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో పండుగాను ఘనంగా నిర్వహించారు.గోనెగండ్లలోని పెద్ద మసీద్ దగ్గర నుంచి పూర వీదుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మమమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా నిర్వహించే పండుగ మిలాద్ ఉన్న నబి పండుగ ఈయన పుట్టక 50 రోజుల ముందు దుష్టశక్తులు తన తల్లి అమీనపై దాడి చేసేందుకు ప్రయత్నించగా అల్లాహ్ అనుగ్రహంతో దుష్టశక్తులను నాశనం చేశారని. డాక్టర్ మహబుబ్ బాషా,ముల్లా ఉస్సేన్‌సాహెబ్,దరగల మాబు,షఫీ,అహమ్మద్ ఉస్సేన్,మన్సూర్,వలి తెలిపారు.అనంతరం గోనెగండ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు,బ్రెడ్లు పంపంణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇమ్రాన్,మహమ్మద్,బాషా,చాంద్ తదితరులు పాల్గోన్నారు.

## విజయవాడ వరద బాధితులకు రూ.17వేలు విరాళం

**పెద్దకడుబూరు,సెప్టెంబరు 16,ప్రభాతవార్త**

విజయవాడ వరద బాధితులకు మండల పరిధిలోని నౌలకల్ గ్రామానికి చెందిన టిడిపి నాయకులు నాగేష్,డీలర్ నరసింహులు,మానప్పల ఆద్వర్యంలో గ్రామ టిడిపి నాయకులు రూ.17,100నగదు విరాళాన్ని సోమవారం టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డికి అందించారు. తమ గ్రామం తరుపున తమకు తోచిన సహాయాన్ని వరద బాధితులకు అందించామన్నారు. అలాగే పెద్దకడుబూరు టిఎన్ఎస్ఎఫ్ నాయకులు దినకర్,మైనాలు రూ.1500లు,కురువ కోరి రామిరెడ్డి,పెద్ద సోమన్నలు రూ.2వేలు విరాళాన్ని రమాకాంత్‌రెడ్డికి అందచేశారు. వరద బాధితులకు విరాళాన్ని అందించిన నాయకులకు రమాకాంత్‌రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిత్తశుద్ధితో రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### - కొలనుభారతి క్షేత్రాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి
### - మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి



**కొత్తపల్లి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:** ఖరీఫ్ సీజన్‌లో అధికవర్షాల వల్ల పంటల దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆదుకోవాలని కొలనుభారతి ఆలయాన్ని అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచాలని నందికోట్కూరు మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి అన్నారు. సోమవారం ఆయన శివపురం సమీపంలోని కొలనుభారతి దేవి ఆలయంలో వారు అమ్మవారు దర్శించుకున్నారు. అనంతరం అన్నదానం సత్రంలో ఏర్పాటుచేసిన విలేఖరులతో ఆయన మాట్లాడుతూ మండలంలోని అయాగ్రామాల్లో ఖరీఫ్ సీజన్‌లో రైతులు వేల ఎకరాల మొక్కజొన్న, మినుము, కంది, పెసర, సోయాబిన్, మిరప తదితర పంటలను సాగుచేసుకున్నారు. ఆగష్టు, సెప్టెంబర్ నెలల్లో అధికవర్షాల కారణంగా వేల ఎకరాల్లో పంటలు నీట మునిగి దెబ్బతిన్నాయన్నారు. ప్రభుత్వం క్షేత్రస్థాయిలో అధికారులతో పంట నష్టం అంచనా వేయించి నష్టపోయిన ప్రతిరైతుకు నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. శివపురం లింగాపురం గ్రామాల మధ్య ఎద్దులేరు వాగు అధికవర్షాలకు ఉప్పొంగడంతో మూడు రోజులు 12 గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ఆ ప్రదేశంలో వెంటనే హైలెవల్ బ్రిడ్జిని నియమించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా నందికుంట సమీపంలోని శుద్ధవాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలన్నారు. దీపం పథకం కింద కొలను భారతిదేవి ఆలయాన్ని అభివృద్ధి చేసే విధంగా గత ప్రభుత్వంలో నివేదికలు తయారుచేశామన్నారు. అవి ప్రభుత్వం వద్దనే ఉన్నాయని వాటి అధారంగా నిధులు మంజూరు చేసి ఆలయాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుతా వ్నని డిమాండ్ చేశారు. అదేవిధంగా పర్యాటకంగా క్షేత్రాన్ని తీర్చిదిద్దేందుకు అనుకూల ప్రదేశం ఎంతో ఉందన్నారు. పర్యాటకంగా అభివృద్ధి చేస్తే పర్యాటకులతోపాటు భక్తుల తాకిడి కూడ ఎక్కువై క్షేత్రం ప్రాచుర్యం పొందుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే కొలనుభారతి ఆలయాన్ని అభివృద్ధి చేయాలన్నారు. కార్యక్రమంలో కో-అప్షన్ మెంబర్ షేక్ మహమ్మద్ గౌస్, కొక్కెరంచ సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మహబూబ్ బాష, ముర్తుజా వలి, మౌలాలి, మల్లిఖార్జున, యాదవ్ నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు రేషన్ పంపిణి



**ప్యాపిలి సెప్టెంబరు16ప్రభాతవార్త:** నిరుపేద ముస్లీం కుటుంబాలకు సోమవారం మిలాడీనబిని పురస్కరించుకుని మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి మండల కమిటి ఆద్వర్యంలో నిత్యావసర సరుకులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా కమిటి నాయకులు మాట్లాడుతూ పేదలకు సహాయం చేయడాన్ని బాద్యతగా తీసుకోవాలని కోరారు. నిరుపేదలకు అవసరమైన సహయ సహకారాలను తమ కమిటి అందిస్తుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కమిటి అద్యక్షులు సయ్యద్ అక్బర్‌వలి, ఉపాధ్యాక్షులు షేక్ ముస్తాఫా, కార్యదర్శి దాడంగుల మాలిక్‌బాష, జాయింట్ సెక్రటరీ బీరువా బాష, కార్యదర్శి పఠాన్ ఇర్ఫాన్‌ఖాన్, మొబైల్‌షాపు మాబాష, దూదేకుల రఫి, ఖలీల్, ముస్లీం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక దాడిలో గోవిందమ్మను పరామర్శించిన

### - గురురాజ్ దేశాయ్



**ఎమ్మిగనూరు,సెప్టెంబర్16 ప్రభాతవార్త:** పెద్దకడబూర్ మండల పరిధిలోని కల్లుకుంట గ్రామాంలో సమూహిక దాడిలో తీవ్రంగా గాయపడిన గోవిందమ్మను నందవరం దేశాయ్ నెట్వర్క్ అధినేత గురురాజ్ దేశాయ్ పరామర్శించారు. సోమవారం ఎమ్మిగనూరు ప్రభుత్వ వైద్యశాలలో వైద్యం అందుకుంటున్న గోవిందమ్మను అరోగ్యసమస్యలను అడిగి తెలుసుకోన్నారు. ఈసందర్బంగా విలేకర్ల సమావేశంలో గురురాజ్ దేశాయ్ మాట్లాడుతూ ఆధునిక సమాజంలో ఇలాంటి ఘటన జరగడం సిగ్గుచేటు అని ఇలాంటివి జరగకుండా ప్రభుత్వం నిందుతులపై కట్టిన చర్యలు తీసుకోవాలని అలగే గోవిందమ్మకు ప్రభుత్వము అన్నివిదాలుగా ఆదుకోవాలని కోరారు. ఈకార్య క్రమంలో దేశాయ్ నెట్వర్క్ సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

## కలుషితనీరు తాగేదెలా....

### - బాపురం రిజర్వాయర్‌లో పెరిగిపోయిన ముళ్లకంపలు, పిచ్చిమొక్కలు
### - కలుషితమవుతున్న తాగునీరు.. - పట్టించుకోని అధికారులు



**హాలహర్వి, సెప్టెంబర్16, ప్రభాతవార్త;** మండలంలోని బాపురం రిజర్వాయర్ నుంచి హాలహర్వి, ఆలూరు, ఆస్పరి మండలాల్లోని దాదాపు 35 గ్రామాలకు తాగునీటి సరఫరా జరుగుతుంది. అయితే రిజర్వాయర్‌లో ముళ్ల కంపలు, చెట్లు, పిచ్చిమొక్కలు పెరిగిపోవడంతో తాగునీరు కలుషితమయ్యాయి. రిజర్వాయర్‌లో పనిచేసే సిబ్బంది తాగునీరు ఫిల్టర్ చేయకుండా నేరుగా కుళాయిలకు నీటిని సరఫరా చేస్తున్నారు. దీంతో కలుషితనీరు తాగి ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు. ఫిల్టర్ బెడ్‌లను ప్రతిరోజూ శుభ్రం చేయాల్సిన సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ఫిల్టర్‌బెడ్‌లో పాచి తేలి తాగునీరు రంగు మారాయి. కలుషితనీరు కుళాయిలకు సరఫరా చేస్తున్నా సంబంధిత ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీరు ఫిల్టర్ చేసి కుళాయిలకు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## వరద బాదితుల కోసం సాయి గురురాఘవేంద్ర బ్యాకింగ్ సెంటరు



**నంద్యాల,సెప్టెంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి**

రాష్ట్రాలో ఏర్పడిన తుపాన్ వల్ల కలిగిన నష్టాని పూడ్చేందుకు వివిద రకాలుగా దాతలు ముందుకు వచ్చి విజయవాడ వరదబాదితులను అదుకుంటున్న తరుణంలో న ంద్యాల సాయి గురురాఘవేంద్ర బ్యాకింగ్ కోచింగ్ సెంటరు అ దినేత దస్తగిరిరెడ్డి వారి కోసం నేను సైతము అంటు రూ 2.50లక్షల నగదును సిద్దం చేసినట్లు చెప్పారు. నగదులో పాటు అక్కడున్న 1000 మంది కుటుంబాలకుఒక్కోక్క కుటుంబానికి 10కెజిల బియ్యము చేయనున్నారు. ఈ 2.50లక్షల చెక్కును సియంఅర్‌యఫ్‌తో వీటిని బాదితులకు పంచేందుకు మంత్రులు బిసి జనార్ధనరెడ్డి, ఫరూక్‌లకు అందించనున్నారు. ఈ కార్యక్రమంంలో మౌలాలిరెడ్డి, షేక్షావలిరెడ్డి, రామకృష్ణారెడ్డి డాక్టరు రవికృష్ణలు పాల్గొన్నారు.

## ఘనంగా మిలాదున్ నబీ పండుగ

**దేవనకొండ,సెప్టెంబరు 16,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన దేవనకొండతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో మిలాదున్ నబీ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ముస్లిం సోదరులు ఉదయం నూతన దుస్తులు ధరించి ఈద్గ,మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ముస్లిం సోదరులు ఒకరినొకరు అలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లిం సోదరులు జెండాను పట్టుకుని పురవీధుల గూండా ర్యాలీ నిర్వహించారు.

## ఓజోన్ పొర పరిరక్షణ అందరి బాధ్యత



**బండిఆత్మకూరు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:** ఓజోన్ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కో-ఆర్డినేటర్ కెవి సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని కెజిబివి బాలికల పాఠశాలలో సోమవారం ఘనంగా ప్రపంచ ఓజోన్ దినోత ్సవం నిర్వహించారు. ఈసందర్బంగా కెవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ భూమి అవరించి ఉన్న ఓజోన్ పొర మానవాళికి రక్షణ కవచంలా ఉందన్నారు. ఓజోన్ పొరకు హాని ఫ్రీజ్, ఏసి, మోటార్ వాహనాల వినియోగం తగ్గించాలని వారు అన్నారు. ఎంఈఓ మోహన్‌రెడ్డి, కెజిబివి ప్రిన్సిపాల్ ద్రాక్షాయని మాట్లాడుతూ ప్రతిఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించాలన్నారు . కాలుష్య నివారణ చేయకపోతే రాబోయే రోజులు ఎన్నో విపత్కర సమస ్యలు ఎదుర్కొవాల్సి ఉంటుందన్నారు. ముందుగా విద్యార్థులు భూమి ఆకారంలో కూర్చొని గొడుగులతో ఓజోన్ పొరలా ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులకు ఓజోన్ పొర పరిరక్షణపై డ్రాయింట్, వ్యాసరచన వక్తృత్వపు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈకార ్యక్రమంలో జిల్లా దీక్షా కో-ఆర్డినేటర్ నాగేంద్రకుమార్, జిల్లా ఎన్‌జిసి కో-ఆర్డినేటర్ చంద్రశేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వెలుగోడులో ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు



**వెలుగోడు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:** వెలుగోడు పట్టణంలో మిలాద్ ఉన్ నబీ వేడుకలు సోమవారం అసార్ షరీఫ్‌లో ఘనంగా నిర్వహించారు. అసార్ షరీఫ్ నందు మిలాద్ ఉన్ నబీ వేడుకలు ముతవల్లిలు ఘనంగా నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ఈ వేడుకలు నిర్వహిస్తారు. నెల వంక 1 నుంచి 12 రోజు నాతే షరీఫ్ ప్రవక్త యొక్క వచనాలు, వారి యొక్క సేవా గుణాలు ప్రజలకు తెలియజేస్తారు. ప్రవక్త యొక్క తలనీనాలు సందర్శకులకు చూపించారు. ఈ 12 రోజులు ప్రతిరోజు స్వీట్స్, పాలు, పండ్లు భక్తులకు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో అసార్ షరీఫ్ ముతవల్లిలు అసారు వజీర్, ఖాజా మెయినుద్దిన్, ఇనాయతుల్లా, రఫీ తదితరులు పాల్గొని పండుగను విజయవంతంగా చేయడం జరిగింది.

## నేటి నుండి స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలు ప్రారంభం




**నందికొట్కూరు,సెప్టెంబర్ 16,ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు ఈ నెల 17 నుండి అక్టోబర్ 1వ తేదీ వరకు కార్యక్రమాలు జరగుతాయని మున్సిపల్ కమీషనర్ ఎస్.బేబి తెలిపారు. అందులో భాగంగా 17వ తేదీ ఉదయం ఎనిమిది గంటలకు మున్సిపల్ కార్యాలయం నుండి బస్టాండ్ అక్కడి నుండి పటేల్ సెంటర్ వరకు ర్యాలీ చేసి మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయడం జరుగుతుందని ముఖ్య అతిథులుగా నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి పాల్గొంటారని కమీషనర్ తెలిపారు.

## ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందిస్తాం..

### - సర్పంచ్ మస్తాన్ బీ,గౌరవ సలహాదారుడు సుల్తాన్



**తుగ్గలి,సెప్టెంబరు 16,ప్రభాతవార్త :** ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తామని కడుమకుంట్ల సర్పంచ్ మస్తాన్ బీ,గౌరవ సలహాదారుడు సుల్తాన్‌లు అన్నారు. సోమవారం కడుమకుంట్ల గ్రామంలోని కొట్టాల కాలనీ,బొంద్రాయి నుండి మసీదు వరకు వెళ్లే కాలనీలో ఇంటింటికి కొళాయి పథకాన్ని గ్రామ పెద్దలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గౌరవ సలహాదారుడు సుల్తాన్ మాట్లాడుతూ కడుమకుంట్ల గ్రామ పంచాయతీలోని లంకాయపల్లి,హుసేనాపురం,రోళ్లపాడు,కడుమకుంట్ల గ్రామాల్లో ప్రతి గడపకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే గ్రామంలో నెలకొన్న వీధిలైట్ల సమస్యలు లేకుండా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు,సిపిఐ నాయకులు,మాజీ ఎంపిపి భర్త హనుమంతు,సుధాకర్, కాసీంవలి,టిడిపి నాయకులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మనాయునిపేటలో వర్షం కోసం పూజలు



**కొలిమిగుండ్ల, సెప్టెంబర్16, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని తిమ్మనాయునిపేట గ్రామంలో సోమవారం శివాలయంలో వర్షం కోసం గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివలింగానికి సహస్ర కుంభ జలాభిషేకం మరియు నవగ్రహాలకు, గణపతికి, అశ్వర్థ స్వామికి పూజలు నిర్వహించారు. అభిషేకాలు, ప్రసాద వితరణ అర్చకులు నిర్వహించారు. వర్షం కురవనప్పుడు శివాలయంలో శివుడికి, గంగమ్మకు జలాభిషేకం పూజలు, అభిషేకాలు చేయడం ఆనవాయితీగా వస్తుందని అర్చకులు ఈ సందర్భంగా తెలియజేశారు.

## మిలాద్ ఉన్‌నబీ సందర్భంగా యువకుల ర్తకదానం



**మాధవరం(మంత్రాలయం),సెప్టెంబర్ 16,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ముస్లిం సోదరుల పవిత్ర పర్వదినమైన మిలాద్ ఉన్‌నబీసందర్భంగా సోమవారం యువకులు ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ ఉచిత రక్తదానంలో జామియా మసీద్ ముస్లిం యువకులతో పాటు హైందవ యువకులు సైతం ఉచితంగా రక్తాన్ని దానంచేశారు.సుమారు 70మంది యువకులు ఈ రక్తదానంలో పాల్గొన్నారు.ఈ రక్తం అనేకమంది ప్రాణాలనుకాపాడుతుందని యువకులు తెలియజేశారు.మహమ్మద్ ప్రవక్త ప్రవచనాల మేరకు ప్రాణాలను కాపాడేందుకు ఈ రక్తం అందజేశామన్నారు.సాయంత్రం మసీదులో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాల్లోని ముస్లిం సోదరులు మిలాద్ ఉన్‌నబీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ర్యాలీగా వెళ్ళి మహమ్మద్ ప్రవక్త బోధనలు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఆలంభాష,ట్రెజరర్ ఉసేన్‌ఆలం,కార్యదర్శి అల్లా అహ్మద్ యువకులు సాజన్,మెహబూబ్,గౌస్,హరుణ్,శేక్షావలి అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## వైభవంగా విశ్వకర్మ పూజలు

**బనగానపల్లె, సెప్టెంబర్16, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని పలుకూరు గ్రామంలో జేకేఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జె.ఎస్.ఎస్.బ్రహ్మనందాచారి ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని విశ్వకర్మ విశిష్ఠత భక్తి భావన పై సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా విశ్వకర్మకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మనందాచారి మాట్లాడుతూ సర్వలోకాలకు సృష్టికర్త విశ్వకర్మ అని మహాభారతంలో విశ్వకర్మ వెయ్యి కళల అధినేత అని కొనియాడారన్నారు. వృత్తుల సృష్టికర్త అయిన విశ్వకర్మకు గుర్తుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయన పేరు మీదుగా ఒక రాష్ట్రానికిగాను, ఒక జిల్లాకుగాని, ఒక యూనివర్శిటీకిగాని ఆయన పేరు పెట్టాలని ఆయన తెలిపారు. భక్తి ద్వారా ఏదైనా సాధించవచ్చునని అటువంటి భక్తి ప్రతిఒక్కరు అలవర్చుకుని తమ ఇష్టదైవానికి ఒక గంటైనా కేటాయించాలని చెప్పారు. మంచి మార్గానికి దగ్గర జారైన భక్తి అభివృద్ధి కోసం కృషి చేస్తున్న వ్యక్తులకు బహుమతులు అందించామన్నారు. అనంతరం రామాలయ భక్తబృందంతో భజన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బాలహనుమంతు, వెంకటసుబ్బయ్య గౌడ్, రాజు, సుబ్బారెడ్డి, రాంపుల్లారెడ్డి, భక్తబృందం పాల్గొనడం జరిగింది.



## నేలబెలుంలో శివుడికి ప్రత్యేక పూజలు



**కొలిమిగుండ్ల, సెప్టెంబర్16, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని బందార్లపల్లె గ్రామ సమీపంలో గల నేలబెలుం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీమల్లేశ్వరస్వామి వారికి భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు రవిస్వామి భక్తులచే శ్రీ మల్లేశ్వరస్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. శ్రీ భ్రమరాంబ మాతకు కూడా ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు రవిస్వామి తెలియజేశారు. ముఖ్యంగా సోమవారం కావడంతో ఉమ్మడి కర్నూలు, కడప, అనంతపురం జిల్లాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మల్లేశ్వరస్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు పొందారు.

## వాల్మీకి జాతి అభ్యుదయానికి పాటుపడుతా కన్వీనర్



**నందికొట్కూరు,సెప్టెంబర్ 16,ప్రభాతవార్త:** వాల్మీకి జాతి అభ్యుదయానికి వాల్మీకి జాతిని ఎస్టీ జాబితాలో చేర్చుటకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పోరాడుతానని నూతనంగా ఎపివిబిఎస్ నందికొట్కూరు నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్‌గా ఎన్నిక అయిన పసుల శ్రీనివాసనాయుడు తెలిపారు.సోమవారం ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయసంఘం ఆదేశాల మేరకు జనరల్ సెక్రటరీ జక్కుల శ్రీనివాసరావు కన్వీనర్‌ను ఎంపిక చేసినట్లుగా తెలిపారు. ఈ సంధర్భంగా కన్వీనర్ పసుల శ్రీనువాస్‌నాయుడు మాట్లాడుతు నిరంతరం వాల్మీకుల పోరాటాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతానని, అలాగే వాల్మీకి ఐక్యత కోసం కృషి చేస్తానన్నారు. తనను ఎంపిక చేసిన నాయకులు డా.విక్రమ్‌నాయుడు, క్రాంతినాయుడు, మీనిగ రామకృష్ణ, బోయ దిలీప్ కుమార్ నాయుడులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్‌టియు ఆద్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**ఆదోని,సెప్టెంబరు 16,ప్రభాతవార్త**



ఎస్‌టియు ఆదోని డివిజన్ ఆద్వర్యంలో మధు హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉపాధ్యాయులు, ఉద్యోగులకు సోమవారం స్థానిక మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఎస్‌టియు రాష్ట్ర కార్యదర్శి బి నాగరాజు,డాక్టర్ విశ్వనాథ్,మున్సిపల్ పాఠశాల హెచ్‌ఎం కె మల్లికార్జునలు తెలిపారు. ఈ శిబిరంలో గుండె,ఎముకలు,కంటి సంబంధిత వ్యాధులు మరియు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయడం జరిగింది. ఈ శిబిరానికి దాదాపు 150మంది ఉపాధ్యాయులు మరియు ఉద్యోగులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఉచిత వైద్యశిబిరంలో మధు హాస్పిటల్ వారు ఉచితంగా కార్డియాలజిస్ట్ విశ్వనాథ్,ఆర్థోపెడిక్ దేవనగౌడ్,ఆప్తలాజిస్ట్ మానసిలు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి సంబంధిత వ్యాధులకు మందులు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఎస్‌టియు రాష్ట్ర కార్యదర్శి బి నాగరాజు మాట్లాడుతూ ఇలాంటి వైద్యశిబిరాలు మరియు సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ఎస్‌టియు నిత్యం ఉపాధ్యాయుల సేవలో ముందుంటుందని ఉపాధ్యాయుల సమస్యలొకటే కాదు ఇలాంటి సేవ కార్యక్రమాలు చేయడంలో కూడా ఎస్‌టియు ముందుంటుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు ఆదోని డివిజన్ నాయకుడు రమేష్‌నాయుడు,ఎస్‌టియు రాష్ట్ర పురపాలక కమిటీ కన్వినర్ వీరచంద్ర యాదవ్,రాష్ట్ర కౌన్సిలర్ మహదేవప్ప,జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఎంసి సుంకన్న,మండల అధ్యక్ష,కార్యదర్శులు చింతకుంట రామకృష్ణ,సుధాకర్ బాబు,పట్టణ ప్రధాన కార్యదర్శి భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొలిమిగుండ్లలో ఎన్‌ఎంసీ సమావేశం




**కొలిమిగుండ్ల, సెప్టెంబర్16, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలో జిల్లా ఉన్నత పాఠశాలలో మంగళవారం స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ(ఎన్‌ఎంసీ) సమావేశం నిర్వహిస్తున్నట్లు పాఠశాల హెచ్‌ఎం హుసేనయ్య వెల్లడించారు. విద్యా కమిటీ చైర్మన్ ఆదేశాల మేరకు ఈ సమావేశం నిర్వహిస్తున్నామని స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు 23 మంది తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరుకావాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పాఠశాల అభివృద్ధి గురించి, పాఠశాలకు సంబంధించిన పలు అంశాలు చర్చించనున్నట్లు పాఠశాల హెచ్‌ఎం తెలియజేశారు.

## ఈ నెల 18 పోస్టల్ డివిజనల్ కార్యాలయం వద్ద గేట్ మీటింగ్

**నంద్యాల,సెప్టెంబర్ 16,ప్రభాతవార్త:** ఆలిండియా పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ సంఘాల పిలుపు మేరకు ఈ నెల 18న పట్టణంలోని డివిజనల్ కార్యలయం వద్ద గేట్ మీటింగ్ నిర్వహిస్తున్నట్లుగా నాయకులు జమాల్‌బాష,శశి తెలిపారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు ఆచరణకు సాధ్యం కానీ బలవంతపు టార్గెట్లు నిలిపివేయాలని కోరుతు గేట్ మీటింగ్ పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతు కర్మయోగి పేరుతో ప్రతినెల ఆన్‌లైన్ కోర్సులలు పూర్తి చేయాలని నిత్యం వేధింపులకు నిరసనగా కేంద్ర కమిటీ పిలుపు మేరకు గేట్ మీటింగ్ నిర్వహించి భవిషత్తు ప్రణాళిక తయారు చేయడం జరుగుతందని డాక్ సేవకులు మరియు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రావూస్, రమణ, షాహాన్‌షా తదితరులు పాల్గొన్నారు.

## తెర్నేకల్ గ్రామంలో ఉచిత హోమియోపతి వైద్యం



**దేవనకొండ,సెప్టెంబరు 16,ప్రభాతవార్త**

మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో ఉచిత హోమియోపతి వైద్యం డాక్టర్ యు సోమశేఖర్ మరియు గ్రామసర్పంచ్ అరుణ్‌కుమార్‌ల ఆద్వర్యంలో గ్రామంలో మలేరియా డెంగ్యూ,చికెన్‌గున్య వంటి వ్యాధులకు హోమియోపతిలో వైద్యం ప్రజలకు ఉచితంగా నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో దాదాపు 200మందికి ఉచిత హోమియోపతి మాత్రలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అరుణ్‌కుమార్,డాక్టర్ యు రాజశేఖర్,హోమియోపతి బాపణదొడ్డి నాగభూషణం,సగరం సంఘ అధ్యక్షులు గడ్డం నాగరాజు,ఎంపిటిసి నామాల శ్రీనివాసులు,గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

### - హక్కుల సాధనకై వాల్మీకులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపు



**కౌతాళంఅర్బన్, సెప్టెంబర్16, ప్రభాతవార్త;** వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని, హక్కుల సాధనకై వాల్మీకులు ఐక్యంగా ఉద్యమించాలని ఏపీ వాల్మీకి బోయ సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షులు వాల్మీకి అర్జున్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్‌లోని వాల్మీకి బోయ సంఘం ఏపీ వీబీఎస్ ఆధ్వర్యంలో వాల్మీకి బోయ జాతి ఎస్టీ సాధన కోసం మోసపోయిన వాల్మీకి జాతి కోసం వాల్మీకి బోయల ఎస్టీ అంశంపై రాష్ట్రస్థాయి వర్క్‌షాప్ చర్చా సమావేశం కార్యక్రమాన్ని కౌతాళంలో సోమవారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ వాల్మీకి బోయ సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షులు వాల్మీకి అర్జున్, కౌతాళం మండలంలని ఆయా గ్రామాల నుంచి వాల్మీకి సోదరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ సంకల్పం గొప్పదైతే సాధ్యం కానిది ఏదీ లేదన్నారు. దృఢ నిశ్చయంతో ఉండాలని, మేలుకో వాల్మీకి మేలుకొని మేలుకొలుపు.. నీ జాతిని ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురు చూసి మురిసిపోయి మోసపోవద్దన్నారు. వాల్మీకి బోయ వారు చదువుకుంటే మరో వాల్మీకి మహర్షి అవుతారన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని గత ప్రభుత్వాలు మాట ఇచ్చి కాలయాపన చేస్తున్నాయన్నారు. ఏపీలోని మైదాన ప్రాంత (నాన్ ఏజెన్సీ) వాల్మీకి బోయలకు ఆర్టికల్ 14, 15, 29(1), 341, 342, 371(డీ) ప్రకారం రాజ్యాంగ ఉల్లంఘన జరిగిందన్నారు. కావునా వాల్మీకి బోయలు కోల్పోయిన రాజ్యాంగ హక్కులు, సంక్షేమ అభివృద్ధి, సాధికారత కోసం ఉద్యమించాలన్నారు. ఈనెల 22వ తేదీన కర్నూలులోని జిల్లా పరిషత్ హాల్‌లో చేపట్టే జై వాల్మీకి కార్యక్రమంలో ప్రతిఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# ఎంఎస్ఎంఈ పరిశ్రమకు.. మోక్షం కలిగేనా..!

- 2017లో పరిశ్రమ ఏర్పాటుకు టిడిపి ప్రభుత్వం ప్రతిపాదనలు
- సుమారు 50 ఎకరాల్లో పరిశ్రమ ఏర్పాటుకు నిర్ణయం
- ఐదు సంవత్సరాలు పట్టించుకోని వైసిపి ప్రభుత్వం
- ప్రస్తుత ప్రభుత్వమైనా పరిశ్రమ ఏర్పాటు చేసేనా
- ఉపాధి అవకాశాలు కల్పించి ఆదుకోవాలంటున్న యువత



(ఫైల్‌ఫోటో)



**మంత్రాలయం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్నప్రతి నియోజకవర్గంలో ఓచిన్న పరిశ్రమను ఏర్పాటుచేసి స్థానిక యువకులు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే సదుద్దేశంతో 2017 సంవత్సరంలో అప్పటి టిడిపి ప్రభుత్వం ఎంఎస్ఎంఈ (మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజ్) పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించింది. ఇందులో భాగంగా మంత్రాలయం నియోజకవర్గంలోని కౌతాళం, కోసిగి, పెద్దకడబూరు, మంత్రాలయం మండలాల్లోని అన్ని గ్రామాల్లో ఉన్న అసైన్డ్ భూములను ప్రభుత్వ అధికారులు పరిశీలన చేశారు. కౌతాళం,, కోసిగి , పెద్దకడబూరు తదితర మూడు మండలాల్లోని గ్రామాల్లో అసైన్డ్ భూములు అందుబాటులో లేకపోవడంతో చివరికి మంత్రాలయం మండలం రచ్చుమర్రి గ్రామంలో ఉన్న అసైన్డ్ భూములను ప్రభ్వుం ఎంపిక చేసింది. గ్రామంలోని 32 మంది రైతులకు చెందిన సర్వే నంబర్ 252లో 15.71 ఎకరములు, 253లో 27.52 ఎకరములు, 254లో 7.13 ఎకరములు మొత్తం సుమారు 50.26 ఎకరములలో ఎంఎస్ఎంఈ పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు అప్పటి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ పరిశ్రమ ఏర్పాటుచేసే ందుకు ముందుకువచ్చే పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వం తరుపున రాయితీ ఋణాలను ఇచ్చి ప్రోత్సహించాలని కూడా నిర్ణయించింది. ఈ పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు అప్పటి తహశిల్దార్ దేవ చంద్రశేఖర్, ఆర్‌డిఓ రామకృష్ణారెడ్డి సైతం రెండుమార్లు ఈభూములను పరిశీలన చేశారు. గతంలో ఏపిఐఐసి (ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్) జిల్లా అధికారిణి వెంకటేశ్వరమ్మ, ఆర్‌డిఓ రామకృష్ణారెడ్డి, తహశిల్దార్, ఆర్ఐ, విఆర్ఓ సైతం నివేదికను జిల్లాకలెక్టర్‌కు సమర్పించారు. ఈ అసైన్డ్ భూములను ప్రభుత్వం ఏడవ విడత భూపంపిణీలో భాగంగా 2013లో మండలంలోని రైతులకు పంపిణీ చేసింది. అయితే ఈ భూములు చవుడు నేలలు కావడంతో రైతులు వేలరూపాయులు ఖర్చుచేసి భూములను చదును చేసుకున్నారు. ఈ ఎంఎస్ఎంఈ పరిశ్రమ ఏర్పాటుకు ఈ భూముల పక్కనున్న రైతులు సైతం సుమారు 20 ఎకరముల భూమిని ప్రభుత్వానికి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ భూముల్లో ఏ పంటలుసాగుచేసినా పండడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. అయితే 2019 నుండి 2024 వరకు అధికారంలో ఉన్న అప్పటి వైసిపి ప్రభుత్వం ఈ పరిశ్రమల ఏర్పాటుపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ఈఐదు సంవత్సరాల కాలంలో ఈ పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం ముందుకు రాలేదు. అయితే ప్రస్తుతం తిరిగి టిడిపి ప్రభుత్వం అధికారం చేపట్టడంతో ఎంఎస్ఎంఈ పరిశ్రమ ఏర్పాటుకు టిడిపి ప్రభుత్వమే సంకల్పించింది కావున ఈ పరిశ్రమ ఏర్పాటు కూడా అధికార టిడిపి ప్రభుత్వంపై ఉందని మండలంలోని యువకులు, నిరుద్యోగులు పేర్కొంటున్నారు. రాష్ట్రంలో ఎక్కడెక్కడ ఎంఎస్ఎంఈ పరిశ్రమ ఏర్పాటు పెండింగ్‌లో ఉన్నాయో వాటిని గుర్తించి పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నివేదికలు సిద్ధం చేయాలని అధికారులకు ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలుజారీచేసింది. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎంఎస్ఎంఈ పరిశ్రమల ఏర్పాటుకు అధికారులు నివేదికలు సిద్ధం చేయాలని స్వయానా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. కాబట్టి ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఎంఎస్ఎంఈ పరిశ్రమ ఏర్పాటు చేయించి స్థానిక యువకులకు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు

# అధ్వానంగా.. గ్రామీణ ప్రాంతాల రోడ్లు..!

- ఆ రోడ్లపై ప్రయాణం నరకం...
- పట్టించుకోని అధికారులు



**హాలహర్వి, సెప్టెంబర్16, ప్రభాతవార్త;** గ్రామీణ ప్రాంతాల రోడ్లు అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతియేటా కోట్లాది రూపాయలు మంజూరు చేస్తుంది. అయితే నిధులు ఖర్చు అవుతున్నా గ్రామీణ ప్రాంతాల రోడ్లు మాత్రం అభివృద్ధి చెందడం లేదు. వివరాల్లోకి వెళితే... మండలంలోని చింతకుంట నుంచి కొక్కరచేడు గ్రామానికి వెళ్లే రోడ్డు పూర్తి అధ్వానంగా మారింది. చింతకుంట నుంచి కొక్కరచేడు గ్రామానికి వెళ్లే రోడ్డు 7 కి.మీ. ఉంది. అయితే రోడ్డు గుంతలుగా ఏర్పడి రాళ్లు తేలాయి. దీంతో ఆ రోడ్లపై ప్రయాణం చేయాలంటే నరకంగా కనిపిస్తుందని గ్రామస్తులు వాపోతున్నారు. 7 కి.మీ. ప్రయాణం దాదాపు రెండు గంటలసేపు పడుతుందని ప్రజలు వాపోతున్నారు. రోడ్డు, గుంతలు, గుంతలుగా ఉండడంతో పలుమార్లు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఎంతోమంది ప్రయాణికులు గాయాలపాలు కావడమే గాకుండా ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మాణం చేపట్టాలని పలుమార్లు ప్రజాప్రతినిధులను, అధికారులకు విన్నవించినా ప్రయోజనం లేకుండా పోయిందని గ్రామస్తులు వాపోతున్నారు. అలాగే నిట్రవట్టి గ్రామం నుంచి విరుపాపురం క్రాస్ రోడ్డుకు వెళ్లే రహదారి కూడా అధ్వానంగా మారింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్ల నిర్మాణం పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# సహాయనిధి చెక్కును అందించిన ఎమ్మెల్యే



**ఎమ్మిగనూరు, సెప్టెంబర్16 ప్రభాతవార్తః** నందవరం మండల పరిధిలోని గురుజాల గ్రామానికి చెందిన మంగలి నరేష్‌కు చెక్కు పంపిణి చేసిన ఎమ్మెల్యే అనారోగ్యంతో భాదపడుతు హైదరాబాదులోని నిమ్స్ వైద్యశాల నందు చికిత్స పొందిన నరేష్ చికిత్స కొరకు వారిదగ్గర స్థోమత లేకపోవడంతో ఎమ్మిగనూరు నియోజవర్గ శాసన సభ్యులు డాక్టర్ బివి జయనాగేశ్వరరెడ్డిని సంప్రదించగా వెంటనే స్పందించి మంగళి నరేష్‌కు ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రమాబు నాయుడును కోరి సిఎమ్ ఆర్‌ఎఫ్ ద్వారా ధరఖాస్తు చేయిచడం జరిగింది. వెంటనే ప్రభుత్వం స్పందించి నరేష్‌కు రూ 2లక్షలు ముఖ్యమంత్రి సహాయనిధి క్రిందా మంజూరు చేయించారు. రూ 2లక్షల చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా స్థానిక టిడిపి పార్టీ కార్యలయం నందు నరేష్‌కు అందివ్వడం జరిగింది. చేక్కును పోందిన నరేష్ సీఎం, ఎమ్మెల్యే, నందవరం మండల నాయకులకు ప్రత్యేక ధన్యవాదుములు తెలిపారు.

# ఇంటర్నేషనల్ డే ఫర్ ఇంటర్నేషనల్ కార్డియాలజి



**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్తః** ఇంటర్నేషనల్ కార్డియాలజి రోజులు పురష్కరించుకొని సోమవారం గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి నందు విలేఖరుల సమావేశంలో నిర్వహించారు. సమావేశాన్ని పురష్కరించుకొని డా. చంద్రశేఖర్ మాట్లాడుతూ 2022 నుండి స్టార్ట్ చేయడం జరిగింది. ప్రజలలో అవగాహన కొరకు గుండెకు సంబంధించిన వ్యాధుల పట్ల అవగాహన కలిగిస్తు 2008-09 నుంచి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్యశ్రీ 108 పెట్టడం వల్ల పేద కూడ అందుబాటులోకి అంజియోగ్రామ్ స్టంట్ 2008 ఆగష్టులోనే స్టార్ట్ చేశామని పేర్కొన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రశాంత్ మాట్లాడుతూ లాస్ట్ ఇయర్ నవంబర్‌లో కొత్త క్యాస్ట్ రావడం జరిగింది. క్యాథలాగ్ వచ్చిన రోజు నుంచి ప్రతినెల 100 అంజియోగ్రాములు చేస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా స్టెంట్‌లు ఆరోగ్యశ్రీ ద్వారా ఇప్పటి వరకు ప్రతినెల 30 చొప్పున వేసుకుంటు వస్తునా అలాగే గుండెలయ తగ్గిన వారికి పేస్ మేకర్ ట్రీట్‌మెంట్ కూడ చేస్తున్నామని ఈసందర్భంగా తెలియజేశారు. ఈప్రేస్‌మీట్‌లో డా. చంద్రశేఖర్, డా. ప్రశాంత్, ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, పిజిలు పాల్గొన్నారు.

# శ్రీ ఉమామహేశ్వర్లకు వైభవంగా పల్లకి మహోత్సవం



**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్16, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయం నందు సోమవారం సందర్భంగా వైభవంగా పల్లకి మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ మేరకు ప్రదోషకాల ప్రత్యేక పూజల అనంతరం శ్రీ స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను అందంగా అలంకరించి పల్లకి నందు కూర్చుండజేసి నందిమండపంలో వేంచేపుచేసి ప్రత్యేక పూజల అనంతరం ఆలయ ప్రాంగణంలో శ్రీ స్వామి అమ్మవార్లకు శాస్రోక్తంగా మరియు వైభవోపేతంగా పల్లకిసేవ నిర్వహించారు. అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు శ్రీస్వామి వారి తీర్థప్రసాదాలను ఆలయ అర్చకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బి. చంద్రశేఖర్‌రెడ్డి, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణశర్మ, లోకనాథ్ శర్మ, దేవుడు, రాఘవేంద్ర శర్మ, ఆలయ సిబ్బంది రమేష్‌బాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాల నుంచి ఊపిరి పీల్చుకున్న అన్నదాత

- ఆశాజనకంగా పంటలు
- క్రోధీ నామంలో.. కరుణించిన వరుణుడు..!



**కోడుమూరు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త ః** ఏటా అతివృష్టి, అనావృష్టి కారణాలతో అన్నదాత చితికి పొయ్యింది. దీంతో వరుసగా సంబవించే కరువుకాటకాల వల్ల నష్టాల పాలవడమే గాక సాగుకై తెచ్చే రుణ భారం మోయలేనంత బరువు మోపడవుతోంది. ఈ భారాన్ని మోయలేని స్థితికి చేరుకున్నా.., అన్నదాతకు. ..వ్యవసాయమే భారంగా మారిన పరిస్థితులు దాపురించిన స్థితికి చేరుకున్నారు. ఈ .. ఏడాది కాక పోయినా.., వచ్చే ఏడాదైన వరుణ దేవుడు కరుణ చూపుతాడనే గంపెడు ఆశలతో అన్నదాత వ్యవసాయాన్నే నమ్ముకుంటూ ఏటా సాగుకు సిద్ధం అవుతూనే ఉన్నారు. ఈ ఏడాది క్రోధీ నామంలో చితికి పోయిన రైతనన్నను ఆదుకునేందుకు వరుణ దేవుడు కరుణ చూపారోమో.. ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుంచి వానలు అనుకూలించాయి. రాష్ట్ర వ్యాప్తంగా అకాల వర్షాల వల్ల కొన్ని చోట్ల నష్టాలు సంబవించిన రాయలసీమలోని ఆయా ప్రాంతాలలో సాగు చేసిన అన్నదాత ఊపిరిపీల్చుకుంది.

**అనుకూలించిన వర్షపాతం ః** ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుంచి రైతులకు వర్షాపాతం అనుకూలించింది. సీజన్ ప్రారంభమైన మాసాలైన మే, జూన్, జులై, ఆగష్టు, సెప్టెంబర్ నెల వరకు కూడా కురిసిన వానలు అనుకూలించాయి. గత జులై, ఆగష్టు, సెప్టెంబర్ మాసాలల్లో మోస్తారు కంటే అధికంగా కురిసినా.. పంటలు ఏమాత్రం దెబ్బతిన లేదని కోడుమూరు మండల వ్యవసాయ అధికారి రవిప్రకాష్ రైతులకు సూచించారు. ఆ వర్షాలకు ముందస్తుగా రైతులు తీసుకోవాల్సిన సమగ్ర సశ్యరక్షణ చర్యలను ఎప్పటికప్పుడు రైతులకు వివరిస్తూ అవసరమైతే పంట పొలాలను సందర్శించారు.

పెరిగిన సాగు విస్తీర్ణం ః గత ఏడాది కంటే ఈ ఏడాది కోడుమూరు మండలంలో సాగు విస్తీర్ణం పెరిగింది. మండలంలో రైతులు 14వేల314 హెక్టార్లలో వివిధ పంటలను సాగు చేశారు. వీటిలో అధిక శాతం వర్షాధారం కిందనే ఆయా గ్రామాలల్లో 2వేల 500 హెక్టార్లలో ఉల్లి పంటలను సాగు చేసుకున్నారు. కాగా మండలంలోని వెంకటగిరి గ్రామంలోనే 1500 ఎకరాలల్లో ఉల్లిని సాగు చేశారు. ఈ పంటను సాగు చేసుకున్న రైతులంతా భారీగా పెట్టుబడులు పెట్టారు. గత నాల్గేళ్ల పాటు ఉల్లి సాగు చేసుకునే రైతులకు ఏటా వర్షాబావంతో పెద్ద ఎత్తున నష్ట పోతూ వచ్చారు.



అయినా కూడా వెంకటగిరి శ్రీ గిడ్డాంజినేయ స్వామి ఆశీస్సులతో ఈ ఏడాది కూడా భారీగా ఉల్లి పంటలను సాగుచేశారు. మొత్తం మీద క్రోధి నామ సంవత్సరంలో వరుణ దేవుడు కరుణించాడు. ఈ సీజన్‌లో సాగు చేసిన పంటలన్నీ ఆశాజనకంగా ఉన్నాయి. ఇప్పటికే రైతులకు కొర్ర పంటలు చేతికి రాగా బావులు, బోర్ల కింద సాగు చేసిన ఉల్లి పంటలన్నీ ఊరించాయి. ఇదే మాదిరిగానే కంది, సజ్జ, మొక్క జొన్న, పత్తి పంటలన్నీ కలకళ్లాడుతున్నాయి. ఈ పైర్లులల్లో వచ్చే సోయగాలులను వీక్షిస్తున్న అన్నదాత కన్న కలలు ఫలించాయన్న సంతోషాలు వారిలో వెల్లువిరుస్తున్నాయి.



# దాడులు చేయడం మంచి పద్దతి కాదు

- నంద్యాల ప్రజలు దాడులు, ఫ్యాక్షనిజాన్ని సహించరు
- నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్



**నంద్యాల, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త ప్రతినిధిః** నంద్యాలలో తనపై జరిగిన దాడియత్నం సంఘటన దురదృష్టకరమని, ఇలాంటి సంఘటనలను మా కుటుంబం కాని, పట్టణ ప్రజలు కానీ సంహించరని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తనయుడు నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. తనపై జరిగిన దాడిపై సోమవారం టిడిపి కార్యాలయం (రాజ్ థియోటర్)లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ జనసేన అధినేత డిప్యూటి సిఎం జన్మదినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన ప్లేక్సిలో టిడిపిలోని మరోవర్గానికి చెందిన తమ నాయకుడి ఫోటో లేదని తనకు పదే పదే ఫోన్ చేస్తు బెదిరింపులకు దిగారని తెలిపారు. అఫీస్ నుండి సాయంత్రం తాను బయటకు వెళ్తున్న సందర్బంగా ఎంఆర్ రెడ్డి అనే వ్యక్తి వాహనాన్ని ఆపి దాడికి ప్రయత్నించగా అక్కడున్న తన అనుచరులు అడ్డుకున్నారన్నారు. నంద్యాల ప్రశాంత వాతావరణం కలిగిన పట్టణంలో ఇలాంటి సంఘటనలకు తావులేదని తనకు సబంధం లేని విషయంలో నన్ను లాగొద్దని ఫిరోజ్ అన్నారు. ఏమైనా ఉంటే అఫీస్ వద్దకు రమ్మన్నానని ఫ్లెక్సిలో నాయకుడి ఫోటో లేకుంటే నాకు సంబధమేమిటని ఆది టిడిపి కార్యక్రమం కూడ కాదన్నారు. జనసేనకు సంబంధించిన కార్యక్రమం వాళ్ళ నాయకుడి ఫోటో ప్లేక్సిలో లేకుంటే నాపై దాడిచేస్తారా అని ఫిరోజ్ ప్రశ్నించారు. గ్రామాల్లో గ్రూపులు సహజమని, రాజకీయాల్లో ఉండగా తన గ్రూప్‌ను కాపాడుకోవాల్సిన బాధ్యత తనపై ఉంటుందన్నారు. అంతమాత్రాన దాన్ని వ్యక్తిగతంగా తీసుకొని దాడులకు పాల్పడడం సరికాదన్నారు. అనవసరంగా నంద్యాలలో ప్రశాంతవాతావరణాన్ని చెడగొట్టవద్దన్నారు. రౌడియిజాన్ని, ఫ్యాక్షనిజాన్ని నంద్యాల ప్రజలు ప్రోత్సహించరని పేర్కొన్నారు. దాడిచేసిన వారిని పోలీసులు పట్టుకొని విచారిస్తున్నారని ఆయన తెలిపారు. సమావేశంలో టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మిలాద్‌ఉన్ నబి వేడుకలు

**ఎమ్మిగనూరు, సెప్టెంబర్16 ప్రభాతవార్తః** మహమ్మద్ ప్రవక్త జన్మదిన పురస్కరించుకోని సోమవారం ఎమ్మిగనూరు పట్టణంలోని ముస్లింలు మిలాద్ ఉన్ నబి వేడుకలు ఘనంగా నిర్వహించుకోన్నారు. పట్టణంలోని అన్నిమసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక జామియా మసీదు నుండి ముస్లిం సొదరులు జెండా చేతపట్టి నారేతగ్బీర్ అల్లాహు అక్బర్ అనే నినాదానాలు చేస్తూ ప్రదర్శనలు నిర్వహించారు. జామియా మసీదు నుండి ఖునీ పంజా మైదానం, సున్నంట్టి మసీద్, గోనెగండ్లరోడ్డు, గాంధీ, సోమప్ప సరి ్కల్ మీదుగా ర్యాలిగా చేరుకోని మసీదు వరకు భారీ శాంతి ర్యాలి నిర్వహించారు. ఈకార్యక్రమంలో మత పెద్దలు, మైనార్టీలు తదితరులు పాల్గోన్నారు.



# శ్రీగిరిలో నేడు లక్షకుంకుమార్చన

**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్16, ప్రబాతవార్త** శ్రీగిరిక్షేత్రంలో నేడు సాయంకాలం పౌర్ణమి ఘడియలు ఉండడంతో శ్రీఅమ్మవారికి లక్షకుంకుమార్చన నిర్వహించడం జరుగుతుందని దేవస్థానం ఈఓ డి. పెద్దిరాజు తెలిపారు. సాయంకాలం జరిగే లక్షకుంకుమార్చనలో భక్తులు పరోక్షసేవగా పాల్గొనే అవకాశం కూడా కల్పించడబడిందని పేర్కన్నారు. కాగా లక్షకుంకుమార్చనలో ముందుగా పూజసంకల్పం పఠించబడుతుందని తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతిపూజను నిర్వహించడం జరుగుతుందని వివరించారు. అనంతరం లక్షకుంకుమార్చన జరిపించబడుతుందని అన్నారు. కాగా మంగళకరమైన ద్రవ్యాలలో కుంకుమకు ఎంతో ప్రాధాన్యం ఉందని, ఈ కుంకుమ ద్రవ్యముతో అమ్మవారిని అర్పించడం విశేష ఫలదాయకమని పండింతులు పేర్కొంటున్నారన్నారు. ఈ లక్షకుంకుమార్చన జరిపించుకొవడం వలన కష్టాఉ తోలగిపోతాయని, సర్వశుభాలు కలుగుతాయని, అభీష్టాలు సిద్దిస్తాయని, సుఖసంతోషాలు వెల్లివిరుస్తాయని, సంసారం వృద్ధిలోకి వస్తుందని సౌఖ్యం కలుగుతుందని, పూర్వజన్మదోషాలు తొలగిపోతాయని చెప్పబడుతోంది.

# మిలాద్ ఉన్ నబి పండుగ వేడుకలు



**ఆత్మకూరు, సెప్టెంబర్16, ప్రభాతవార్త:** పట్టణంలోని సంతమార్కెట్ సమీపంలో గల ఆసర్ మసీదులో మహ్మద్ ప్రవర్త జన్మదిన సందర్బంగా మహ్మద్ ప్రవర్త కేశ దర్శన బాగ్యం పట్టణ ప్రజలకు కల్పించారు. పట్టణ ప్రజలు ఆసార్ మసీదుకు వచ్చి మహ్మద్ ప్రవక్త కేశ దర్శనం భక్తిశ్రద్దలతో చేసుకున్నారు. మత పెద్దలు మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త శాంతి, ధర్మం, న్యాయం, అహింస మార్గంలో ప్రజలు నడవాలని సూచించారని మత పెద్దలు తెలిపారు. ఈ సందర్బంగా కమిటి వారు అన్నదానం నిర్వహించారు. ఈ వేడుకలో ముత్తవలి హాజీ రహంతుల్లా, ఆసార్ సయ్యద్ మాలిక్, హాజీ సుల్తాన, ఖదీర్, సలాం బాష, సొసైటి హాజీ ఖాదర్ మౌళాన, సజ్జద్, కలిముల్లా, హాజీ మాలిక్, అమ్రుల్లా, హాబీబ్, దస్తగిరి, పట్టణ ప్రజలు పాల్గోన్నారు.

# నేడు మెగా ర్యాలీ

**ఆదోని, సెప్టెంబరు 16, ప్రభాతవార్త** స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా ఈ నెల 14వ తేదీ నుండి అక్టోబరు 1వ తేదీ వరకు ప్రభుత్వం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలు నిర్వహిసు_ందని అందులో భాగంగా నేడు మెగా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగా కమీషనర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పార్థసారథి, చైర్‌పర్సన్‌ల చేతుల మీదుగా నేడు ఉదయం 7.30గంటలకు మెగా ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి, శ్రీనివాసభవన్, ఎమ్మిగనూరు సర్కిల్ వరకు వెళ్లి భీమాస్ కూడలి మీదుగా మున్సిపల్ కార్యాలయం నందు ముగించనున్నట్లు తెలిపారు.

# ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు



**ప్యాపిలి సెప్టెంబరు16ప్రభాతవార్త :** మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం మండలంలోని ముస్లీంలు మిలాద్ ఉన్ నబీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జామీయామసీద్ ఆద్వర్యంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఖాజీ మబూఖాన్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త ప్రపంచానికి శాంతి, సౌభ్రాతృత్వాలను, సోదర భావాలను బోధించారని తెలిపారు. మంచి మార్గంలో పయనిస్తూ ప్రపంచ మానవాళి శ్రేయస్సు కోసం కృషి చేయాలని, మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని సన్మార్గంగా నడుస్తూ వారి బోధనలను సార్థకం చేయాలని కోరారు. అనంతరం జామియామసీదులో ముస్లీం సోదరులు ప్రార్థనలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లీంలు మస్తాన్‌ఖాన్, మహబూబ్‌బాష, ఖాజాపీరా, చెక్‌పోస్టు మాబు, జహంగీర్, రషీద్, మహబూబ్‌బాష, ఖాజా, ఎస్‌కె. వలి, సేగు, బాబాసాహెబ్, హుసేన్, అక్బర్‌వలి, ముస్తాఫా, ముస్లీంలు తదితరులు పాల్గోన్నారు.

# సైబర్ నేరాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : డిఎస్పీ రామాంజినాయక్



**కొత్తపల్లి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్తః** ప్రజలు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉంటూ సైబర్‌నేరాలపై అవగాహన పెంచుకుంటూ ఉండాలని ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ సూచించారు. ఆయన సోమవారం మండలంలోని దుద్యాల గ్రామంలో కొత్తపల్లి ఎస్ఐ కేశవ ఆధ్వర్యంలో ప్రజలకు కొత్త చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందరభంగా ఆయన మాట్లాడుతూ అన్‌లైన్ ద్వారా లావాదేవిలునడిపేవారు కొత్త వ్యక్తుల మాటలు నమ్మరాదని తెలియని మేసెజ్‌పై క్లిక్‌చేయరాదని తెలిపారు. సైబర్ నేరగాళ్ల మాయమాటలు చెబుతూ బహుమతులు వచ్చాయని లాటరీ తగిలిందని లోన్లు ఇస్తామని ఇతరత్రా అశా చూపి అన్‌లైన్ ద్వారా డబ్బులకు ఎరవేస్తారని అటువంటి వ్యక్తులు పంపేమేసెజ్‌లకు స్పందించరాదన్నారు. ప్రజలు అల్లర్లకు, గొడవలకు, ఘర్షణలకు పోకుండా ప్రశాంతంగా ఉండాలన్నారు. ఏవరైనా అల్లర్లకు ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. యువత సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా యువత ఎక్కువ సెల్‌ఫోన్ వాడకం వల్ల తప్పుడు త్రోవలో నడుస్తున్నారన్నారు. మండలంలో వాహనదారులు నియమ నిబంధనలు పాటించి సరైన ధృవపత్రాలు కలిగి ఉండాలన్నారు. ద్విచక్రవాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తగా నడపాలని హెల్మెంట్ ధరించాలని చిన్నపిల్లలకు లైసెన్స్ లేనివారికి వాహనాలు ఇవ్వరాదన్నారు. మహిళలపై చిన్నపిల్లలపై జరిగే నేరాల గురించి అవగాహన కల్పించారు. ప్రజలందరు కలిసి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. వాటి ద్వారా నేరాలు అరికట్టవచ్చన్నారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు రూరల్ సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.